بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8
సంచిక : 47
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

23 నవంబర్ 2023 క్రీ, శ. 08 జమాది ఉల్ అవ్వల్ 1445 హి,ఖ.
23నబువ్వత్ 1402 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَمَّا مَنۡ اٰمَنَ وَعَمِلَ صَالِحًا فَلَہٗ جَزَآءَۨ الۡحُسۡنٰی ۚ وَسَنَقُوۡلُ لَہٗ مِنۡ اَمۡرِنَا یُسۡرًا ﴿۸۹﴾

అనువాదం: విశ్వసించిన వారు సత్కర్మలు చేసినచో అతనికి ప్రతి ఫలముగా మేలుండును. మేమతనికి తమ ఆదేశముతో సౌలభ్యతీర్పును విడుదల చేయుదుము.

( కఅఫ్: 89)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**అందుకే నేను మీకు చేయు హితోపదేశమేమనగా, మీరు కూడ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు మరియు అనుచరులు కల్గియున్నటు వంటి విశ్వాసాన్ని కల్గియుండండి. అనుచరులలో సదుద్దేశం మరియు సహనం రెండు ఉన్నాయి. పైగా వారు అనేక శుభములకు మరియు అనుగ్రహాలకు నాంది పలికిన వారు.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

### హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు గారి విశ్వాసం.

(హజ్రత్ అబూబకర్ రజి)........ వారు వ్యాపార ప్రయాణం నుండి తిరిగి వస్తున్న తరుణంలో అది కూడ ఇంకా మక్కాలోకి ప్రవేశించకముందే మార్గమధ్యలో ఒక వ్యక్తి కలిసాడు. తాజా వార్తలు ఏమిటి? అని అతనిని అడిగారు. అందుకు ఆ వ్యక్తి అంత ప్రత్యేకమైన వార్తలు ఏమియు లేవు కాని ఒక చెప్పదగిన విషయం మాత్రం ఉన్నది. అదేమిటనగా, మీ మిత్రుడు ప్రవక్తుత్వ ప్రకటన చేశారు అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు అబూబకర్ రజి అక్కడే నిలబడి " ఒకవేళ అతడు ఈ ప్రకటన చేసినచో అది నిజమైన ప్రకటనయే " అని అన్నారు. అలా వారు మక్కాలోకి ప్రవేశించిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసారు. ఆపై "మీరు ప్రవక్తుత్వ ప్రకటన చేశారా? " అని అడిగారు. అందుకు హుజూర్ (స) ఆం అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడు వెంటనే అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజికు ఇస్లాంను స్వీకరించడానికి ఎలాంటి మహత్యపు అవసరం లేకుండెను. వ్యక్తిగతమైన పరిచయం, అవగాహన లేని వ్యక్తులే మహత్యములను చూడాలని ఆకాంక్షిస్తుంటారు. కాని వ్యక్తిగతమైన పరిచయం, అవగాహన ఉన్నటు వంటి వ్యక్తులు మహత్యములను చూడాలని ఎన్నడు ఆకాంక్షించరు. ఈ కారణం చేతనే హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి మహత్యములను చూపించమని అడుగలేదు. ఎందుకనగా వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థితిగతులన్నింటిని గూర్చి అనగా వారు సత్యవంతులు, సన్మార్గములో నడుచువారు, న్యాసవంతులు అని, అసత్యం మోసకారితనం వారిలో లేవనే అవగాహనను కల్గియున్నారు. వాస్తవానికి హుజూర్ (స) ఏ వ్యక్తిపై కూడ ఎన్నడు ఎలాంటి అపవాదులు మోపలేదు. అలాంటప్పుడు అల్లాహ్ తాలాపై అపవాదును మోపడానికి ఎలా సాహసించగలరు?.

కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేగా ఎదుటి వ్యక్తి బహుశ అసత్యం పలుకుచున్నాడు అనే అనుమానం కల్గినప్పుడే దానిని నివృత్తి చేసుకోవడానికి సంకేతాలను చూపించమని కోరడం జరుగుతుంది. కాని ప్రకటన చేయు వ్యక్తి సత్యవంతుడు, న్యాసవంతుడు అని ఖచ్చితముగా తెలిసినప్పుడు మరల సంకేతాలు చూపించమని కోరవలసిన అవసరమే ఉండదు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా సంకేతాలను చూడాలని ఆకాంక్షను వ్యక్తపర్చువారు, పదే పదే పట్టుబట్టువారు ఎన్నడు కూడ పటిష్ట విశ్వాసంను కల్గిఉండరు. నిజానికి వారి విశ్వాసం చంచలంగానే ఉంటుంది. భవిష్య విశ్వాసపు ఫలములు వారికి ఎన్నడు దక్కవు. ఎందుకనగా భవిష్య విశ్వాసంలో సద్దుద్దేశం అనే ఒక సత్కార్యపు చర్య ఉంటుంది. కాని సంకేతాలను చూడాలని తొందరపడు, కుతూహలం చెందు వ్యక్తి తన తొందరపాటు తనం వలన అట్టి సత్కార్యపు సుగుణపు చర్య నుండి దూరమైపోతాడు. హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం శిష్యులు అహారం కోసం తొందర పెట్టారు. అందుకు అల్లాహ్ తాలా " నేను మీ కొరకు అహారంను పంపిస్తాను. కాని అహారం పంపిన తరువాత ఎవరైతే తిరస్కరిస్తారో వారు కఠినమైన శిక్షకు గురి అవుతారు" అని వారిని హెచ్చరించాడు కూడ. అత్యున్నతమైన విశ్వాసం ఏది?

**(9వ పేజిలో చదువుము )**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### నిషేదించబడుటకు ముందు మద్యం సేవించడం

(2464) హజ్రత్ అనస్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. అబూ తలహా రజి గారి ఇంట్లో (ఒక వేడుకలో) నేను (అతిథులకు) మద్యాన్ని త్రాపించేవాడిని. ఆ రోజులలో వారు మద్యంను ఖర్జూర చెట్ల నుండి తీసేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తికి " శ్రద్ధగా వినండి! మద్యపానం నిషేదించడమైనది'' అని చాటింపు చేయమని ఆదేశించారు. ( హజ్రత్ అనస్ రజి) ఇలా తెలిపారు: అప్పుడు అబూ తల్హా నాతో " దానిని బయటికి తీసుకవెళ్ళి పార బోయుము '' అని అన్నాడు. నేను బయటికి తీసుకవచ్చి ఆ మద్యాన్ని పార బోసాను. అది మదీనాలోని కాలువలో ఏరులుగా పారసాగింది. మరి కొందరు " కడుపులో మద్యం ఉన్నవారు కూడ హత్య చేయబడినట్లే కదా!'' అని చింతించారు. అప్పుడు అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింపజేశాడు. విశ్వసించిన వారు, సత్కార్యములు చేయు వారికి (ముందు) తినిత్రాగినందున పాపం చుట్టుకోదు. **(సహి బుఖారి, కితాబుల్ మజాలిమ్, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్).**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటె గొప్ప సంపూర్ణమైన దాసుడు మరెవరు లేరు ....ఈ ప్రవక్త ద్వారా ఇంతకు ముందు పూర్వికులకు నేర్పబడని విజ్ఞానమును మీకు నేర్పబడి యుండెను.**

فَوَجَدَا عَبۡدًا مِّنۡ عِبَادِنَاۤ اٰتَیۡنٰہُ رَحۡمَۃً مِّنۡ عِنۡدِنَا وَعَلَّمۡنٰہُ مِنۡ لَّدُنَّا عِلۡمًا

(అనువాదం: వారు మా దాసులలో నుండి ఒక గొప్ప దాసున్ని అచట చూచిరి. అతనికి మేము మా వైపు నుండి గొప్ప అనుగ్రహమును ప్రసాదించి యుంటిమి. అతనికి మేము స్వయముగా మా సన్నిధి నుండి జ్ఞానమును ఓసంగి యుంటిమి.

**(కహఫ్:66)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు గారు పైన పేర్కొనబడిన సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు.

**అబ్దన్ మిన్ ఇబాదినా** : ఖుర్ఆన్ మజీద్‌లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అబ్దున్ అనే పదంతో గుర్తుంచుకోవడం జరిగింది. జిన్న్ అధ్యాయం లో అల్లాహ్ తాలా ఈ విధముగా పేర్కొనుచున్నాడు. **వ అన్నహూ లమ్మా ఖామ అబ్ దుల్లాహి యద్ఊహు కాదూ యకూనూన అలైహి లిబద** (జిన్న్: 20) అనగా వారు (స) నమాజ్ కొరకు నిలబడినప్పుడు ప్రజలు గుంపులు గుంపులుగా ఏకమవుతారు. అబ్ద్ (దాసుడు) అనే స్థానం అన్ని స్థానాల కంటే గొప్పది, అత్యున్నత మైన స్థానము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటె గొప్ప సంపూర్ణమైన దాసుడు మరెవరు లేరు అని నూఫీలు చర్చించి నిర్ధారణతో ప్రకటించారు.

**ఆతైనాహు రహమతన్ మ్మిన్ ఇన్దినా** లో కూడ హుజూర్ (స) గారిని గూర్చియే ప్రస్తావించడం జరిగింది. అనగా **వమా అర్సల్‌నాక ఇల్లా రహ్మాతన్ ల్లిల్ ఆలమీన్** (అన్బియా: 107) అనగా మేము నిన్ను సకల లోకాలకు కరుణామయుడిగా అవతరింప జేశాము.

**అల్లమ్‌నాహు మిన్‌ల్లదున్న ఇల్‌మా** అనగా వారికి ప్రత్యేకమైన విజ్ఞానమును అందించడం జరిగింది. దీనిని గతంలో మరెవ్వరికి కూడ అందించ లేదు. అదే విధముగా అన్నిసా అధ్యాయము లో కూడ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. **(9వ పేజిలో చదువుము)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అల్ హందులిల్లాహ్ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గత శుక్రవారం నుండి ఆదివారం వరకు జమాఅత్ అహ్మదియ్య యు.కే యొక్క వార్షిక బహిరంగ సభలు విజయవంతముగా కొనసాగాయి. ముగిసిపోయాయి. వాతవరణం అప్పుడప్పుడు చెడు ప్రభావం చూపిన కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సాధారణముగానే, ఎలాంటి ఇబ్బంది లేకుండా , సమస్య లేకుండా ఏర్పాట్లు మరియు కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతూ వచ్చాయి. ఇక సభ్యుల విషయానికి వచ్చినచో గత సంవత్సరం కంటే ఎక్కువ సంఖ్యలోనే జల్సాలో పాల్గొన్నారు.

ఇతర దేశాల నుండి వచ్చిన అతిథులలో ముస్లిమేతర అతిథులు కూడ ఉన్నారు. ఈ ఏర్పాట్లను చూసిన తరువాత వారి మనోభావాలు ఎలా ఉన్నాయి?. జల్సాలో పాల్గొన్న తరువాత వారు ఏ విధముగా ప్రభావితులైనారు? వంటి కొన్ని అంశాలను నేను మీ ముందు ఇప్పుడు ప్రస్తావించుతాను. అన్నింటిని ప్రస్తావించడం సాధ్యం కాదు.

బెలీజ్ నగరానికి చెందిన మేయర్ గారు కూడ వచ్చారు. వారు ఇలా తెలిపారు. నేను నా జీవితంలో ఇంతవరకు ఇలాంటి శాంతియుత ప్రజలను ఎక్కడ చూడలేదు. వీరు చాలా ప్రేమగా వ్యవహరిస్తున్నారు, శాంతియుతముగా ఉన్నారు. కొందరు ప్రజలు ఇస్లాంను ఉగ్రవాదంతో పోల్చడం నేను నమ్మలేక పోతున్నాను. నేను ఇక్కడ ఆధ్యాత్మిక పరిసరాలను చూశాను. ప్రజలు పరస్పరం ప్రేమాభిమానాలతో, సుగుణాలతో వ్యవహరించడం నిజంగా పొగడదగిన అంశమే.

హేటి నుండి మిస్టర్ జ్యూల్ టురెన్నో గారు యు.కే జల్సాలో పాల్గొన్నారు. వీరు హేటిలోని ధార్మిక అంశాల మంత్రిత్వ శాఖకు ప్రతినిధిగా వచ్చారు. వారు ఇలా తెలిపారు: నేను మొదటిసారిగా జల్సాలో పాల్గొన్నాను. ఈ జల్సా నన్ను చాలా ప్రభావితం చేసింది. చాలా సంతోషాన్ని చేకూర్చింది. ఏర్పాట్లన్నియు చాలా బాగున్నాయి. 40వేలకు పైబడి సభ్యులు జల్సాలో పాల్గొన్నకూడ ఎలాంటి లోపం ఎక్కడ కనిపించలేదు.

గేంబియా నుండి సమాచార శాఖ మంత్రి వర్యులు లామిన్ ఎస్ఐ జామే గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు ఇలా తెలిపారు. నేను జల్సా సాలాన 2023 యొక్క ఏర్పాట్లను చూసి చాలా ప్రభావితుడిని అయ్యాను. ఇవియే గాకుండా నిస్వార్థముగా తమ విధులను క్రమబద్ధముగా, ప్రణాళికతో నిర్వర్తిస్తున్నటు వంటి స్వచ్ఛంద సేవలకు చూసి అంతకు మించిని ఆశ్చర్యమేసింది. ఇంత పెద్ద స్థాయిలో సమావేశాన్ని నిర్వహించినప్పటికి ఎక్కడ కూడ ఎలాంటి త్రోపులాట, త్రొక్కిసలాట జరుగలేదు. కనిపించలేదు.

మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జల్సా వార్తలు ప్రజల వద్దకు చేరుకున్నాయి. జమాఅత్‌ను గూర్చిన పరిచయం జరిగింది. ఇస్లాంను గూర్చిన పరిచయం జరిగింది. కావున అల్లాహ్ తాలా ఈ జల్సాకు అన్ని విధాలుగా శుభములను కల్పించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 04 ఆగష్టు 2023 ( 04 వఫా 1402) హదీఖతుల్ మహ్ది ఆల్టన్, హెంపషైర్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అల్ హందులిల్లాహ్ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గత శుక్రవారం నుండి ఆదివారం వరకు జమాఅత్ అహ్మదియ్య యు.కే యొక్క వార్షిక బహిరంగ సభలు విజయవంతముగా కొనసాగాయి. ముగిసిపోయాయి. వాతవరణం అప్పుడప్పుడు చెడు ప్రభావం చూపిన కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సాధారణముగానే, ఎలాంటి ఇబ్బంది లేకుండా , సమస్య లేకుండా ఏర్పాట్లు మరియు కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతూ వచ్చాయి. ఇక సభ్యుల విషయానికి వచ్చినచో గత సంవత్సరం కంటే ఎక్కువ సంఖ్యలోనే జల్సాలో పాల్గొన్నారు.

కావున ఇలాంటి శుభసందర్భములో మనం అల్లాహ్ తాలా ఎన్ని కృతజ్ఞతలు తెల్పినకూడ అవి తక్కువే అవుతాయి. అతడే మన జల్సాను అసంఖ్యాకమైన శుభములతో అనుగ్రహించాడు. ఆ శుభములను వివిధ దేశాల నుండి వచ్చిన అహ్మదియ్య అతిథులైన లేక అహ్మదీయేతర అతిథులైన ప్రతి ఒక్కరు అస్వాధించారు. మనం చాలా బలహీనులము. అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే మన కార్యక్రమాలు కొనసాగుతాయి. అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలు జమాఅత్‌పైన లెక్కించలేని విధముగా కురుస్తూనే ఉంటాయి. అల్లాహ్ తాలా ఈ వాగ్దానంను అనగా " వ ఇన్ తవుద్దూ నిఅమత ల్లాహి లా తుహ్‌సూహా ఇన్నల్లాహ లఘఫూరు ర్రహీం (అన్నహల్:19) ను మనం ఎల్లప్పుడు, అనుక్షణం వీక్షిస్తూనే ఉంటాము. అర్థం: ఒకవేళ మనం అల్లాహ్ తాలా అనుగ్రహాలను లెక్కించదలచినచో లెక్కించలేము. నిశ్చయముగా అల్లాహ్ తాలా ఎక్కువగా క్షమించువాడు, పదే పదే కరుణించువాడు. కావున అల్లాహ్ తాలా మన బలహీనతలను చూసి చూడనట్లుగా వదిలివేసి, మనకు ఎన్నో మార్గాలను, ఎన్నో అవకాశాలను అందిస్తుంటాడు. అందువలన మనం అతనికి పూర్తి స్థాయిలో కృతజ్ఞతలు తెలుపలేక పోతుంటాము. అయినా కూడ మీరు అతనికి కృతజ్ఞులుగానే ఉండండి అని మనలను ఆదేశించడం జరిగింది. మనం అల్లాహ్ తాలాకు కృతజ్ఞులుగా ఉన్నచో అల్లాహ్ తాలా మనకు ఇంకా ఎక్కువగా అనుగ్రహిస్తాడు. కావున కృతజ్ఞతలు తెల్పడం మన బాధ్యత. అల్లాహ్ తాలా అనుగ్రహిస్తున్నందున అతని ముందు మోకరిల్లడం మన కర్తవ్యం. మనం మన ఈ కర్తవ్యాలను నెరవేర్చినంత కాలం మరియు ప్రతి విజయాన్ని అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం మరియు కరుణగా భావించుకున్నచో ఇన్షా అల్లాహ్ మన ప్రతి అడుగు ముందుకు పడుతుంది.

కావున ఈ జల్సా విజయవంతమైన సందర్భముగా ముందుగా మనం అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకోవలెను. నిర్వహాపరంగా ఏర్పడిన లోపాల కారణంగా కూడ మనం అతనిని క్షమించమని వేడుకోవాలి. అదే విధముగా జల్సాలో పాల్గొన్న సభ్యులు కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకోవాలి. ఈ జల్సాలో పాల్గొని మనం మన ఆధ్యాత్మిక మరియు విజ్ఞానంను పెంచుకోవడానికి ప్రయత్నించు భాగ్యాన్ని అతడు మనకు కల్పించాడు. అన్ని ఏర్పాట్లను, సౌకర్యాలను సులభతరం చేశాడు. కోవిడ్ మహమ్మారి ఇంకా పూర్తి స్థాయిలో తగ్గుముఖం పట్టలేదనే భయం ఉన్నాకూడ, ఇంత పెద్ద ఎత్తులో సభ్యులు పాల్గొన్న తరుణంలో కూడ అల్లాహ్ తాలా మనలను సురక్షితంగా కాపాడినాడు. తరువాత కూడ అల్లాహ్ తాలా అందరిని సురక్షితముగానే కాపాడును గాకా!. జల్సాలో పాల్గొన్న వెంటనే కాకుండా రెండు మూడు రోజుల తరువాత ఈ కోవిడ్ కొందరిపై దాడి చేసింది.

అల్లాహ్ తాలా వారికి కూడ ఆయురారోగ్యములను ప్రసాధించుగాకా!. ఇలాంటి వారు చాలా తక్కువ సంఖ్యలో నాదృష్టికి వచ్చారు. ఈ మధ్యకాలంలో ఈ మహమ్మారికి గురి అవుతున్నవారికి జల్సా వాతవరణం కారణం కాదు. వారు సాధారణముగానే అనారోగ్యానికి గురి అయినారు. పైగా ప్రభుత్వం కూడ కొన్ని చోట్ల ఇలాంటి కేసులు పెరుగుతున్నాయని ప్రకటించింది. కాని ఇప్పుడు ఈ మహమ్మారి కూడ ఇతర సాధారణ జబ్బులవలె వ్యాపిస్తుంది. తగ్గుతుంది. ఏది ఏమైనప్పటికి మొత్తనికి అల్లాహ్ తాలా ప్రతి అనారోగ్యుడికి స్వస్థతను చేకూర్చుగాకా!.

ఇప్పుడు నేను సేవకులకు కూడ కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు ఎంతో ఉన్నతముగా తమ తమ బాధ్యతలను నిర్వర్తించారు. నేను ముందుగా తెల్పినట్లుగా, సూచించినట్లుగా వారందరు చిరునవ్వును చిందిస్తూ అసాధారణమైన విధముగా తమ బాధ్యతలను నెరవేర్చినారు. అల్లాహ్ తాలా వారందరికి ఉత్తమ ప్రతిఫలములను అందించుగాకా!.

ప్రతి శాఖలో ప్రతి సేవకుడు తమ బాధ్యతలను ఈ సంవత్సరం ఎంతో నైపుణ్యంతో, ప్రత్యేకతతో నెరవేర్చినట్లు కనిపించింది. మహిళలు, పురుషులు, బాలబాలికలు కూడ. ప్రతి సంవత్సరం మహిళా ప్రాంగణంలో భోజనాలను వడ్డించడం, తినడం వంటి విషయాలలో ఫిర్యాదులు అందుతూ ఉండేవి. కాని ఈ సంవత్సరం పరిగణలోకి రాని విధముగా ఒకటి రెండు మాత్రమే వచ్చాయి. ఈ సంవత్సరం మహిళల కోసం భోజనం మరియు వారి ఇతర అవసరాలను తీర్చుటకై ఒక ప్రత్యేక ప్రాంతాన్ని కేటాయించిఅందులోనే అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగింది. ఈ విధానాన్ని కూడ మహిళలు చాలా ఇష్టపడ్డారు. ఒకవేళ మరేదైన లోపం కనిపించినచో ఇన్షా అల్లాహ్ వచ్చే సంవత్సరం దానిని కూడ దూరం చేయుటకు ప్రయత్నించెదము.

అదే విధముగా ట్రాఫిక్‌కుచెందిన శాఖ. భోజనాలు తయారు చేసే విభాగం, రొట్టేలను తయారు చేసి యంత్రాగారం, సెక్యూరుటి విభాగం, అన్నింటిని మించి ఎంటిఏ విభాగం. ఈ విభాగం ఈ సంవత్సరం ఒక నూతన ఒరవడిలో ప్రపంచాన్ని ఈ జల్సా కార్యక్రమాలతో అనుసంధానం చేసింది.

మొత్తానికి అన్ని విభాగాలలో అనగా నేను ప్రస్తావించిన విభాగాలైన, ప్రస్తావించని విభాగాలైన అయా శాఖలకు చెందిన వారు స్త్రీలైనను, పురుషులైనను అందరు ఎంతో శ్రమించి, కష్టపడి తమ విధులను నిర్వహించారు. కావున నేను వారందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

జల్సాకు విచ్చేసిన అన్యమతస్థ అతిథులు కూడ సేవకుల కృషిని, ఉత్తమ సుగుణాలను చూసి అసాధారణమైన రీతిలో ఆశ్చర్యంను వ్యక్తపరిచారు. ఈ విధానం నిశ్చయముగా మౌనప్రదమైనప్పటికి మరియు ఆచరణాత్మకమైనప్పటికి ఇది ప్రచార హస్తంగా నిలుస్తుంది. దీనిని మన సేవకులు ఆచరించి చూపారు. అల్లాహ్ తాలా వారందరికి ఉత్తమ ప్రతిఫలములను అందించుగాకా!.

ముఖ్యముగా జల్సా నిర్వాహణ విభాగానికి ఈ సందర్భముగా తెలియజేయు విషయమేమనగా జల్సా ముగింపుకు చేరుకోగానే వెంటనే నీటి సరఫరాను నిలిపి వేస్తున్నారు.స్నానపు గదులలో నీళ్లు ఉండవు. జల్సా ముగిసిన తరువాత సుమారు 12 గంటలైన నీటి సౌకర్యం ఉండాలి. ఇది కాక మిగిలిన ఏర్పాట్లన్ని చాలా అద్భుతంగా ఉన్నాయి.

ఇతర దేశాల నుండి వచ్చిన అతిథులలో ముస్లిమేతర అతిథులు కూడ ఉన్నారు. ఈ ఏర్పాట్లను చూసిన తరువాత వారి మనోభావాలు ఎలా ఉన్నాయి?. జల్సాలో పాల్గొన్న తరువాత వారు ఏ విధముగా ప్రభావితులైనారు? వంటి కొన్ని అంశాలను నేను మీ ముందు ఇప్పుడు ప్రస్తావించుతాను. అన్నింటిని ప్రస్తావించడం సాధ్యం కాదు.

బుకీనాఫాసూకు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు మరియు మెడికల్ యునివర్సిటిలో ప్రొఫేసర్‌గా మరియు సైన్యంలో ప్రస్తుతం కర్నల్ స్థాయిలో కొనసాగుతున్న ప్రొఫేసర్ డాక్టర్ జేయాలూసాగారు జల్సాలో పాల్గొన్నారు. వారు మన కంటి ఇన్స్టిట్యూటూన్‌ను సందర్శించారు. వారు మొదటిసారిగా జల్సాలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయాన్ని ఈవిధముగా వ్యక్తపరిచారు: నేను మొదటి సారి జల్సాలో పాల్గొన్నాను. వేలాది మంది ఒకే సమ్మిళిత లక్ష్యసాధన కోసం ఇలా ఒక చోట ఏకం కావడంను చూసి నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. అందరు తమ ఆధ్యాత్మిక నాయకుని చుట్టు ఏకమైనారు. అందరికందరు ఐక్యమత్యంగా ఉన్నారు. అందరి లక్ష్యం కూడ ఒక్కటే.

ఇంతటి అసాధారణమైన రీతిలో ఏర్పాట్లు చేసుకోవడం, విభిన్న జాతులకు చెందిన ప్రజలు ఒకే చోట ఏకం కావడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. ఇది కల్పితమా! లేక వాస్తవమా! అని నేను ప్రజలలో చేరి పరీక్షించి చూశాను. కాని నాకు ఏ ఒక్కరి ముఖములో కూడ కల్పిత హావభావాలు కనిపించలేదు.

వివిధ ప్రాంతాలకు, వివిధ దేశాలకు, వివిధ జాతులకు చెందిన అనేక తెగలకు చెందినవారు మరియు విభిన్న సాంస్కృతులకు చెందిన ప్రజలందరు ఒకే లక్ష్యం కోసం ఒక చోట ఒకరి చేతిపై ఏకమవడం అసాధారణమైన సంఘటన. ఇలా అహ్మదీయులు మరియు జల్సాలో పాల్గొన్న సభ్యులు అన్యులకు తమ నడవడిక ద్వారా ఆచరణల ద్వారా మౌనంగా ప్రచారం చేస్తుంటారు. మరల ఇలా తెలిపారు. ఉపన్యాసాల ప్రామాణికం చాలా ఉన్నతముగా ఉన్నది. ఈ ఉపన్యాసాలు మనకు బోధనలుగా, ఒక లక్ష్యాన్ని, ఒక దిక్సూచిని నిర్దేశించుటలో ఎంతో సహాయకాలుగా నిలుస్తాయి. వర్తమాన ఖలీఫా ప్రసంగాలను కూడ నేను శ్రద్ధతో విన్నాను. ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా వారు బోధనలను తెలియజేశారు. నేటి కాలంలో ఈ ప్రపంచీకులకు దేవుని సందేశాన్ని అర్థం చేసుకోవసిన అవసరం చాలా ఉన్నది. ఆ సందేశాన్ని అర్థం చేసుకోవడానికి కూడ మనకు సహకారంను అందించు వ్యక్తి అవసరం ఉన్నది.అందుకే అహ్మదియ్యా జమాఅత్‌లో ఉన్నటు వంటి ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా ప్రపంచం ఒక గుణపాఠంను కూడ నేర్చుకునే అవకాశం ఉన్నది.

మరల ఇలా తెలిపారు. నేను చూసిన మరొక విషయమేమనగా, అహ్మదీయులకు తమ అల్లాహ్ మరియు తమ ఇమాం పట్ల అసాధారణమైన అంకితమైన అనుబంధం ఉన్నది.

అందరు ఐక్యమత్యముగా ఉన్నారు. అందరు ఒకరితో మరొకరుగా ఒక్కరిగానే ఉన్నారు. అందరు తమ ఇమాంపై వారే తమకు సన్మార్గంను చూపిస్తారనే ఖచ్చితమైన నమ్మకంతో ఉన్నారు. మరల ఇలా తెలిపారు. నేడు ఈ జల్సా చూసిన తరువాత ఒకవేళ అల్లాహ్ కోరినచో నేను ప్రతిసంవత్సరం జల్సాలో పాల్గొనాలని సంకల్పించుకుంటున్నాను. ఎందుకనగా ఇక్కడ మూడు రోజులు అల్లాహ్ తాలాతో అనుబంధము మరియు మానవ సత్సంబంధాలను గూర్చి చర్చించుకోవడం జరుగుతుంది. అందుకే నేను కూడ ఆయా విషయాలను తప్పకుండా నేర్చుకోవాలని అనుకుంటున్నాను.

మరల అమెరికా నుండి ఒక ప్రముఖ సీనియర్ లా ప్రొఫేసర్ డాక్టర్ బ్రేట్ షార్ఫ్స్ గారు జల్సాలో పాల్గొన్నారు. వారు ఇలా అన్నారు. ఇక్కడికి వచ్చిన తరువాత ఇంత పెద్ద సంఖ్యలో సమావేశమైన ప్రజలను చూసి చాలా సంతోషిస్తున్నాను. ప్రజలు పరస్పరం సహకరించుకునే ప్రత్యేక సహకారాన్ని గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు. నేను ప్రపంచంలో ఇలాంటి అనేక కార్యక్రమాలను నిర్వహించాను. అక్కడ రిజిస్ట్రేషన్ కూడ చేయడం జరుగుతుంది. కాని జల్సా సాలానలో ఎంతో పకడ్బందిగా, చాలా త్వరగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. దానిని చూసి చాలా ఆశ్చర్య మేసింది. నేను వచ్చి కార్యాలయములో కూర్చున్న కొన్ని నిమిషాలలోనే అన్ని రకాల కార్డులను సిద్ధం చేసి తీసుకవచ్చారు. ఆ తరువాత నాతో ఇలా అన్నారు. జల్సాకు వచ్చే అతిథుల, సభ్యుల రిజిస్ట్రేషన్ మరియు ఇతర కార్యాచరణలు ముందు నుండే ప్రారంభించడం జరుగుతుంది. తద్వారా అతిథులకు తక్కువ సమయంలోనే ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన సేవకులు కూడ మాషా అల్లాహ్ తమ హక్కును పూర్తిగా నెరవేర్చినారు. మరల ఇలా తెలిపారు. ఆతిథ్యం కూడ చాలా బాగున్నది. ట్రాఫిక్ అధికముగా ఉన్నప్పటికి కూడ సేవకులందరు పరస్పరం సహకరించుకుంటూ సేవలందించారు. ఇవన్నియు మర్చిపోలేని అనుభూతులు. మొత్తానికి వారికి సహకరించిన ప్రతి సేవకుడిని వారు చాలా గొప్పగా పొగిడారు.

బెలీజ్ నగరానికి చెందిన మేయర్ గారు కూడ వచ్చారు. వారు ఇలా తెలిపారు. నేను నా జీవితంలో ఇంతవరకు ఇలాంటి శాంతియుత ప్రజలను ఎక్కడ చూడలేదు. వీరు చాలా ప్రేమగా వ్యవహరిస్తున్నారు, శాంతియుతముగా ఉన్నారు. కొందరు ప్రజలు ఇస్లాంను ఉగ్రవాదంతో పోల్చడం నేను నమ్మలేక పోతున్నాను. నేను ఇక్కడ ఆధ్యాత్మిక పరిసరాలను చూశాను. ప్రజలు పరస్పరం ప్రేమాభిమానాలతో, సుగుణాలతో వ్యవహరించడం నిజంగా పొగడదగిన అంశమే. మరల ఇలా తెలిపారు. వచ్చే సంవత్సరం కూడ నేను జల్సాలో పాల్గొనాలని ఆశిస్తున్నాను. అది కూడ ఒక మేయర్‌గా కాకుండా ఒక స్వచ్ఛంధ సేవకుడిగా పాల్గొనాలని అనుకుంటున్నాను. నన్ను ఈ జల్సా మరియు స్వచ్ఛంధ సేవకులు, సేవలందించు వారితో అంతగా ప్రభావితం చెందాను. మరల ఇలా తెలిపారు. నేను కూడ ఇలాంటి ఒక గొప్ప జల్సాను నిర్వహించు కార్యక్రమములో భాగస్వామున్ని కావలనుకుంటున్నాను. ఇలాంటి గొప్ప జల్సాను నేను మరెక్కడ చూడలేదు. మరల ఇలా తెలిపారు. ప్రపంచ భవిష్యత్తు అహ్మదియ్యా జమాఅత్ అనియే నేను విశ్వసించుతున్నాను.

ఇది నిజమైన ఇస్లాం. దీనిని అహ్మదియ్య జమాఅత్ ప్రపంచానికి పరిచయం చేస్తుంది. దీనితో అన్యులు కూడ ప్రభావితులవుతున్నారు.

ఘానా నుండి ఒక మిత్రులు మైకెల్ విల్సన్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వీరు పరిసరాల సామాన్య శాస్త్రం మరియు పరిశోధనల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్నటు వంటి సామాజిక మరియు కుటీర పారిశ్రామిక పరిశోధన శాఖలో ప్రధాన పరిశోధకుడిగా సేవలందిస్తున్నారు. వీరికి వివిధ దేశాలలో నిర్వహించబడే కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం లభించింది. ఈ క్రమంలోనే వారు జల్సాలో పాల్గొన్నారు. జల్సాకు ముందు సంభాషణ పరంలో వారు ఏర్పాట్లను చూసి నాతో ఇలా అన్నారు. నేను చూస్తున్నది, ఇప్పటికి చూసినది ఇవన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహం లేకుండా జరుగడం సాధ్యం కాదు. శుక్రవారం రోజున జల్సా ప్రాంగణం కు చేరుకొని పదే పదే ఇలా తెలిపారు. ఇక్కడ ఉన్నటు వంటి సేవకుల కార్యదీక్షతను చూసినచో నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది. నిజంగా ఇది దేవుని జమాఅత్ అని తెలుస్తుంది. అల్లాహ్ తాలా అనుగ్రహం లేకుండా ఈ కార్యక్రమాలను నిర్వహించడం సాధ్యం కాదు.

ఇక్కడ చాలా క్రమశిక్షణ మరియు ప్రేమతో కూడిన వాతవరణం ఉన్నది. స్వచ్ఛంద సేవకులందరు విద్యావంతులు. వారిలో కొందరు కన్సల్టెన్సీగా కూడ పని చేయువారు ఉన్నారు. అయినా కూడ వారు జల్సాలో వడ్రంగి మరియు కర్మచారీల వంటి పనులను చేస్తున్నారు. ఒకవేళ ఆయా సేవకులలో దైవభీతి లేకున్నచో ఎన్నడు కూడ వారి ద్వారా ఇంతటి ప్రామాణికమైన పనులు జరిగేవి కావు. కావున ఇలా మౌనంగా ప్రచారం చేస్తున్న స్వచ్ఛంధ సేవకులందరు ఎంతో అదృష్టవంతులు.

మరల ప్రపంచ బైఅత్ కార్యక్రమాన్ని చూసి చాలా ప్రభావితులైనారు. మరల ఇలా తెలిపారు. జల్సాలో పాల్గొనడానికి ముందు వరకు అహ్మదియ్యత్ అంటే ఏమిటో తెలిసేది కాదు. కాని ఇప్పుడు నేను తెలుసుకున్నాను. కావున ఇక నుండి నేను ప్రతి సంవత్సరం జల్సాలో పాల్గొనాలనుకుంటున్నాను. మరల వారు ఇలా కూడ అన్నారు. ఘానాలో కూడ జమాఅత్ సభ్యులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి జమాఅత్ పరిచయాన్ని విశృత పరచాలి. ఇప్పటికి చాలా తక్కువగానే పరిచయం చేశారు.

మరల హేటి నుండి మిష్టర్ జ్యూల్ టురెన్నో గారు యు.కే జల్సాలో పాల్గొన్నారు. వీరు హేటిలోని ధార్మిక ఆంశాల మంత్రిత్వ శాఖకు ప్రతినిధిగా వచ్చారు. వారు ఇలా తెలిపారు: నేను మొదటిసారిగా జల్సాలో పాల్గొన్నాను. ఈ జల్సా నన్ను చాలా ప్రభావితం చేసింది. చాలా సంతోషాన్ని చేకూర్చింది. ఏర్పాట్లన్నియు చాలా బాగున్నాయి. 40వేలకు పైబడి సభ్యులు జల్సాలో పాల్గొన్నకూడ ఎలాంటి లోపం ఎక్కడ కనిపించలేదు. ప్రతి ఒక్కరు ఇతరులను చిరునవ్వు చిందిస్తూ ఆప్యాయంగా పలుకరించుకుంటున్నారు. ప్రతి ఒక్కరు తన నుండి మరెవ్వరికి కూడ ఎలాంటి ఇబ్బంది కలుగకూడదనే విధముగా నడుచుకుంటున్నారు. ఒక విధముగా చెప్పదలచినచో ప్రతి ఒక్కరు ఇతరుల సౌకర్యంనకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ ప్రాధాన్యతను నేను మరే ఇతర మతాలలో గాని ప్రాపంచిక సమావేశాలలో గాని చూడలేదు. జల్సా యొక్క ఒక ఉద్దేశం కూడ ఇదే. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ ఈ విషయాన్నే ప్రస్తావించారు. (షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్, సంపుటి 6, పుట 395)

మరల ఇలా తెలిపారు. వివిధ సాంస్కృతి, సాంప్రదాయాలకు చెందినవారు, వివిధ రంగులు గలవారు, వివిధ జాతుల వారు అయినను ప్రతి వ్యక్తి మరొక వ్యక్తితో వారందరు ఒకే కుటుంబానికి చెందిన వారివలే ఆప్యాతతో పలకరించు కుంటున్నారు.

ఒకే రకమైన భోజనాన్ని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలందరు తమకు ఇష్టమైన వంటకం వలే ఎంతో ఇష్టముగా తింటున్నారు. (వారు పరీక్షించి చూశారు) మరల ఇలా అన్నారు: నేను ఒక ఆఫ్రికన్ వ్యక్తిని “ఏ కారణం చేత మీరు ఏ విషయంలో కూడ ఎలాంటి అభ్యంతరాన్ని వ్యక్తపర్చడంలేదు, భయాన్ని చూపడం లేదు” అని అడుగగా, ఆ ఆఫ్రికన్ వ్యక్తి అందుకు ఇలా సమాధానం ఇచ్చాడు. మేము జల్సాకు కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం కోసం మరియు వర్తమాన ఖలీఫాను చూడడం మరియు వారి ప్రసంగాలను వినడం కోసం, వారిని కలవడం కోసం మాత్రమే వస్తాము. కావున మిగిలిన ఆంశాలన్నింటికి మా దృష్టిలో ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. మరల ఇలా తెలిపారు. ఆ సమాధానం నన్ను చాలా ప్రభావితం చేసింది. ఆ తరువాత వారు జమాఅత్‌ను చాలా పొగిడారు. ఒకవైపు జమాఅత్ వ్యతిరేకతను ఎదుర్కొంటున్నా కూడ మరోవైపు ప్రపంచ శాంతికి శ్రీకారం చుట్టుటకు తీవ్ర స్థాయిలో ప్రయత్నిస్తుంది. మరల ఇలా తెలిపారు. అహ్మదీయులలో ఎలాంటి ప్రత్యేకత, ప్రాధాన్యతల ఆంశమే లేదు. అందరిని సమానంగా చూస్తుంటారు. నేను మొదటి సారిగా ఇలాంటి దృశ్యాన్ని చూశాను. అన్ని వర్గాలకు చెందినవారు. అన్ని వయస్సులకు చెందిన వారు ఎంతో స్వచ్ఛంధగా వివిధ రకాల సేవలను అందిస్తున్నారు. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నారు, పార్కింగ్, క్యాటరింగ్, నీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రత, ప్రతి ఒక్కరు తమతమ బాధ్యతలను ఎంతో ఇష్టముగా నిర్వహిస్తున్నారు. మరల ఇలా తెలిపారు. నేను అహ్మదీయులలో అనేక ప్రత్యేకతలను చూశాను. ఇప్పటి వరకు ఇలాంటి ప్రత్యేకతలు గలవారు నాకు మరెక్కడ కూడ కనిపించలేదు.

మరల ఇలా తెలిపారు. నేను అనేక మంది మతపండితుల ఉపన్యాసాలను విన్నాను. చూశాను. ప్రతి ఒక్కరు నా మాటనే వినండి అన్నట్లుగా మాట్లాడుతారు. కాని ఖలీఫతుల్ మసీహ్ గారు మాత్రం అల్లాహ్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బోధనలను వినిపించి, వాటిని శ్రద్ధతో వినండి అందుకు అనుగుణముగా నడుచుకోండని తెల్పుచున్నారు.

మరల ఇలా తెలిపారు. ఈ విధానం నన్ను పూర్తిగా ఆశ్చర్యమునకు గురి చేసింది. మూడు రోజులు జల్సాలో కూర్చొని శ్రద్ధగా ప్రసంగాలను, ఉపన్యాసాలను విన్నాను. ఒక విధముగా చెప్పదలచినచో కొంత మంది అహ్మదీయుల కంటే ఎక్కువ శ్రద్ధతో విన్నాను. నా డైరిలో నోట్స్ కూడ వ్రాసుకున్నాను. అర్థంకాని విషయాలను ప్రక్కనే ఉన్నటు వంటి మిత్రులను దీని అర్థమేమిటి? అని అడిగి తెలుసుకునేవాడిని. నిశ్చయముగా నేను అహ్మదీయుడిని కాను. కాని ఈ జల్సాలో పాల్గొన్న తరువాత ఒక నుండి అహ్మదియ్య జమాఅత్‌కు వకీల్‌గా కొనసాగుతాను. ఎక్కడ ముసల్మానులను గూర్చిన ప్రస్తావన వచ్చిన కూడ అసలైన, ఆచరణాత్మకమైన ముసల్మానులు అహ్మదీయులే అని ప్రచారం చేస్తాను. నేను మీ పక్షంలో నిలుస్తాను.

అదే విధముగా ఇండోనేషియాకు చెందిన మాజి సాంస్కృతిక, సామాజిక మంత్రివర్యులైన లుఖ్మాన్ హకీం సైఫొద్దీన్ గారు జల్సాలో పాల్గొన్నారు. వారు ఇలా తెలిపారు. నేను జల్సాలో పాల్గొన్నందుకు చాలా గర్విస్తున్నాను. మీ నినాదం “అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు” ను లండన్ విమానాశ్రయం నుండి చూస్తు వస్తున్నాను. జల్సా ప్రాంగణంలో మరియు జల్సా జరిగిన మూడు రోజులు కూడ ఈ నినాదాన్నే చూస్తున్నాను. అన్ని చోట్ల ఉన్నతమైన ఆతిథ్యమును అందిస్తున్నారు. సోదర భావంతో కూడిన పటిష్టమైన అనుబంధాన్ని చూశాను. ఎటు చూసిన పరస్పరం ఆలింగనం చేసుకోవడం, చిరునవ్వు చిందిస్తూ పలకరించు కోవడం, శుభాకాంక్షాలు తెల్పుకోవడం , దుఆలు చేసుకోవడం వంటి దృశ్యాలే కనిపించాయి.

గేంబియా నుండి సమాచార శాఖ మంత్రి వర్యులు లామిన్ ఎస్ఐ జామే గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు ఇలా తెలిపారు. నేను జల్సా సాలాన 2023 యొక్క ఏర్పాట్లను చూసి చాలా ప్రభావితుడిని అయ్యాను. ఇవియే గాకుండా నిస్వార్థముగా తమ విధులను క్రమబద్ధముగా, ప్రణాళికతో నిర్వర్తిస్తున్నటు వంటి స్వచ్ఛంద సేవలకు చూసి అంతకు మించిని ఆశ్చర్యమేసింది. ఇంత పెద్ద స్థాయిలో సమావేశాన్ని నిర్వహించినప్పటికి ఎక్కడ కూడ ఎలాంటి త్రోపులాట, త్రొక్కిసలాట జరుగలేదు. కనిపించలేదు. ఏర్పాట్లన్నియు చాలా గొప్పగా చేశారు. వాటిలో ఎలాంటి లోపం కనిపించలేదు. మరల ఇలా తెలిపారు. నేను చూసిన మరొక విషయమేనగా, జమాఅత్ సభ్యులకు తమ ప్రియతమ నాయకుని పట్ల అమితమైన అభిమానం ఉన్నది.. ఈ అద్భుత దృశ్యానికి మరెక్కడ కూడ ఉదాహరణ లభించదు. మరల ఇలా తెలిపారు. నేడు నిజమైన సోదరభావం ప్రపంచంలో మరెక్కడైన సజీవంగా కనిపిస్తున్నచో అది కేవలం అహ్మదియ్య జమాఅత్‌లోనే అని నేను చాలా గర్వముగా చెబుతాను. ఈ జమాఅత్‌లో అందరు చిరునవ్వు చిందిస్తూ ఎలాంటి రంగు రూపము, జాతి కులం అనే తేడా లేకుండా పరస్పరం శతబ్దాలుగా పరిచయం ఉన్నవారి వలే ఆప్యాయతతో కలుసుకుంటున్నారు. ఆ తరువాత వారు గేంబియాలో అహ్మదియ్య జమాఅత్ అందిస్తున్న సేవలను గూర్చి ప్రస్తావించుతూ అట్టి సేవలను మేము ఎంతో గౌరవప్రదముగా చూస్తున్నాము అని తెలిపారు.

మరల గేంబియా నుండి ప్రభుత్వ ప్రతినిధి ఏంబ్రిమా జీ సంకారే గారు కూడ జల్సాలో పాల్గొన్నారు...... వారు ఇలా తెలిపారు. జల్సా ఏర్పాట్లన్నియు జల్సా విజయానికి నిలువెత్తు నిదర్శనం అని చెప్పవచ్చును. సభ్యులందరు క్రమ శిక్షణతో, పరస్పరం సోదరభావంతో, ప్రేమానురాగాలతో కలిసి మెలిసి ఉన్నారు. ఉపన్యాసాలు, ప్రసంగాలన్నియు ఎంతో వివేక వంతముగా ఉన్నాయి. ప్రసంగీకులందరు పరస్పరం ప్రేమానురాగాలతో వ్యవహరిస్తూ శాంతియుత

వాతవరణంను నెలకొలపాలని సూచించారు. మరల ఇలా తెలిపారు. ఖలీఫా గారు జల్సా ప్రారంభోత్సవం మరియు ముగింపు సమావేశాలలో సమాజంలో ఉన్నటు వంటి బలహీన మరియు పేద ప్రజల పట్ల ఉత్తమముగా వ్యవహరించాలని బోధించిన విధానం నాపై చాలా ప్రభావితంను చూపింది. మరల ఇలా తెలిపారు. వ్యక్తిగతంగా కూడ నేను సమాజంలో ఉన్నటు వంటి వివిధ ప్రజలను వృద్ధులను, యువకులను కలిసి వారితో మాట్లాడినప్పుడు నాలో కూడ ఈ భావనలు పునరుద్దరించాయి. (ఇది వారు వ్యక్తిగతంగా ప్రజలను కలిసిన అభిప్రాయం) నేడు అనేక సమస్యలు బాధిస్తున్నప్పటికి ప్రపంచపు భవిష్యత్తు ఉజ్వలంగా కనిపిస్తుంది. ప్రపంచాన్ని మానవ జాతి కోసం శాంతియుతముగా తీర్చిదిద్దుటకు ప్రయత్నిస్తున్న ప్రజలు మీరు. మరల ఇలా తెలిపారు. వివిధ దేశాల నుండి వచ్చిన 40 వేల కంటే ఎక్కువ ప్రజలకు జమాఅత్ ఎంతో గొప్పగా ఆతిథ్యంను ఇవ్వడాన్ని చూసినచో నాకు ఆశ్చర్యమేస్తున్నది. యువకుల ఉత్సాహం, ఆనందం, స్వచ్ఛంద సేవాదృక్పథం అన్నిటి కంటే ఎక్కువగా ప్రభావితం చూపాయి.

వారి క్రమశిక్షణ, వారి గౌరవం, వారి నిస్వార్థ సేవలు నా మదిలో చెరిగిపోని ముద్రలు వేశాయి. ప్రపంచపు భవిష్యత్తు ఉజ్వలంగా కనిపిస్తుంది. ఎందుకనగా ఇలాంటి నవయువకులు ప్రపంచాన్ని ఉన్నతముగా తీర్చిదిద్దుతున్నారు. అందుకు ప్రయత్నిస్తున్నారు. మొత్తానికి మన నవయువకులు వ్యవహార శైలి అన్యమతస్థులను కూడ ప్రభావితం చేస్తుంది. ఇది కూడ ఒక మౌన ప్రచారమే.

లోయిస్ కారలోస్ దా సెల్వా పత్రికా ప్రతినిధి. బ్రెజిల్ నుండి పెట్రో పోలీస్ వచ్చారు. వారు ఇలా తెలిపారు. ఇక్కడి ఏర్పాట్లన్నియు చాలా బాగున్నాయి. 118 దేశాల నుండి వచ్చిన వారందరు ఒకచోట సోదరుల వలే ఐక్యముగా ఉండడం, ఇతరులకు ఎవరికి ఇది సాధ్యం కాదు. ప్రజలు పరస్పరం గౌరవించు కుంటున్నారు. సుగుణాలతో, సంతోషంతో మరియు సానుభూతితో కలుసుకోవడం నాకు బాగా నచ్చింది. మరల వారు జల్సా కార్యక్రమాలను గూర్చి పొడిగారు. మరల వారు అతిథుల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌పోర్టు సిస్టం కూడ చాలా బాగుందని కొనియాడారు. మరల ఇలా తెలిపారు. ఇది అసాధారణమైన విషయం. మరల ఇలా తెలిపారు. ఇంత పెద్ద జల్సాలో వేలాది మందిని పనులు చేస్తుండగా చూశాను. వారిలో ఏ ఒక్కరు కూడ కల్పితమును ప్రదర్శించలేదు. పైగా స్వచ్ఛంద సేవకులు కూడ ఎంతో నిస్వార్థముగా సేవలందించారు. ఒక విధముగా చెప్పదలచినచో అందరు ఉత్సాహంగా, ఉల్లాసంగా పని చేయడాన్ని నేను చూశాను. ఇది గొప్ప విషయం.

స్పేయిన్ బృందం నుండి ఒకరు పాల్గొన్నారు. అతను వృత్తి పరంగా చరిత్ర కారుడు. పైగా ఆర్క్యోస్ట్‌కూడ. ఖర్తబలోని ఇండ్‌లీస్ గ్రంథాలయంలో పని చేస్తున్నారు. మరల ఇలా తెలిపారు. జల్సా సాలాన ఆహ్వానం మేరకు నేను ఇక్కడికి వచ్చాను. అందుకు నేను కృతజ్ఞతలు తెల్పుచున్నాను. నేను మీ నుండి ఇస్లాంను గూర్చి మరియు ఇస్లామీయ సమాజంను గూర్చి చాలా విషయాలను నేర్చుకున్నాను. మీరు గొప్ప ఆతిథ్యంను అందించారు. చాలా గౌరవంగా చూసుకున్నారు. నేను ఎన్నడు మర్చిపోను. వివిధ మతాలకు, జాతులకు చెందిన ప్రజలు ఇంత పెద్ద సంఖ్యలో ఇక్కడ ఏకం కావడంను ఇంతకు ముందు నేను ఎక్కడ చూడలేదు. నిశ్చయముగా వీరందరు అల్లాహ్ తాలా అభిమానం వలనే ఇక్కడ ఏకమైనారు. మరల ఇలా తెలిపారు. నేటి కాలంలో అహ్మదియ్య జమాఅత్ నిశ్చయముగా సంకల్పం, ధైర్యం, ప్రయత్నం వంటి వాటిలో ఒక ఉన్నతమైన ఆదర్శమును నెలకొల్పినది. ఈ ఆదర్శమును నేను నా రోజువారి జీవితంలో ప్రతి రోజు గుర్తుంచుకుంటాను. నా కోసం ఇది ఒక పాఠం.

ఇటలీ నుండి ఒక పాత్రికేయుడు వచ్చాడు. అతనిపేరు మార్కో రేస్పినిటి. ఒక పత్రికకు ప్రధాన సంపాదకుడు. ఇలా తెలిపాడు. నేను ఈ జల్సాను గూర్చి గతంలో కూడ విన్నాను. చదివాను. కాని ఇందులో పాల్గొనడం నిజంగా ఒక అద్భుత అనుభూతిని కల్పించింది. నేను సేవకుల సేవలను చూసి చాలా ప్రభావితుడిని అయ్యాను. దీనితో పాటు మరొక విషయాన్ని చూసే అవకాశం లభించింది. అదేమనగా అతిగొప్ప క్రమశిక్షణ. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ప్రజానీకం ఈ క్రమశిక్షణను పాటించడం చాలా కష్టం. మరల ఇలా తెలిపారు. ఇంత పెద్ద స్థాయిలో క్రమపద్ధతిని పాటించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సాధారణమైన విషయము కాదు. అదే విధముగా జల్సా సాలానలో క్రమతప్పకుండా నమాజ్‌లను సల్పడం అన్నింటి కంటే అతి ప్రధానమైన విషయం.

ప్రతి వ్యక్తి కొరకు నమాజ్ ఒక ప్రత్యేక ప్రాధాన్యతను కల్గియుంటుంది. నిజానికి నేను ముస్లింను కాను. కాని అహ్మదీయులు నమాజ్ చదివే విధానంను చూసినచో ప్రతి వ్యక్తి కి కూడ ప్రార్థన ప్రథమ బాధ్యత అనే విషయాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. అక్కడ వేలాది మంది ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నమాజ్ చేయడాన్ని చూసినందుకు నాకు చాలా సంతోషం కల్గింది. మరల ఇలా తెలిపారు. ఒక పాత్రికేయుడిగా నేను చాలా మందిని కలిసాను. క్రొత్తవారిని, పాతవారిని, నాకు తెలిసిన చాలా మంది కూడ నన్ను కలిసారు. ఈ క్రమంలో అహ్మదియ్య జమాఅత్ చరిత్రను గూర్చి కూడ నాకు చాలా విషయాలు తెలిసాయి.

సెనిగాల్‌కు చెందిన లడా రిజన్‌కు చెందిన గవర్నర్ సేరాందవ్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు ఇలా తెలిపారు. నేను జల్సాలో మొదటిసారిగా పాల్గొన్నాను. నేను జల్సాలో చూసిన క్రమశిక్షణను నేటి వరకు మరెక్కడ కూడ చూడలేదని పూర్తి న్యాయబద్ధముగా తెల్పుచున్నాను. అహ్మదీయులకు వారి ఖలీఫ పట్ల ఉన్న ప్రేమను పదాలలో వర్ణించలేము.

నేను ఒక గవర్నర్‌గా చాలా ప్రాంతాలలో పర్యటించాను. కాని ఇలాంటి ప్రేమతో కూడిన దృశ్యాలను ఎక్కడ చూడలేదు. మరల ఇలా తెలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాలను చదివి వినిపించారు. అవన్నియు నా మనస్సులో పదిలపర్చబడ్డాయి. నా మనస్సుపై చాలా గొప్ప ప్రభావాన్ని చూపాయి. మరల ఇలా తెలిపారు. ఈ జల్సాలో నేను చూసిన ఒక ప్రత్యేక దృశ్యం సభ్యుల అంకితభావం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు జల్సా ఉద్దేశాలలో ఒక ఉద్దేశము ఒకరు మరొకరి కొరకు అంకిత భావంను చూపాలని గా పేర్కొన్నారు. (షహాదతుల్ ఖుర్‌ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 395) ఈ అంకిత భావాన్నే వారు చూశారు. ప్రతి ఒక్కరు తమపై ఇతరులకు ప్రాధాన్యతనిచ్చారు. నేను చదువుకునే రోజులలో ఖిలాఫత్‌ను గూర్చి విన్నాను. కాని నిజమైన మరియు స్వచ్ఛమైన ఖిలాఫత్‌ను చూసే భాగ్యం నాకు అహ్మదియ్య జమాఅత్‌లోనే లభించింది. ముస్లిం వర్గాలన్నియు ఒకవేళ అహ్మదియ్య జమాఅత్‌ను అనుసరించినచో ఖచ్చితముగా ముసల్మానులు విజయాన్ని సాధిస్తారు.

కోలంబో నుండి రోజోవలెన్‌షియా గారు జల్సాలో పాల్గొన్నారు. ఇలా అన్నారు. ఇక్కడి శాంతియుత వాతవరణంను, సోదరభావంను, ప్రేమాభిమానాలను, విజ్ఞానంతో కూడిన ఖలీఫాగారి ప్రసంగాలను విని, జమాఅత్ సభ్యులందరిని చూసి చాలా ప్రభావితుడిని అయ్యాను. జల్సా సాలానలో చూసిన దృశ్యాల ద్వారా మాలో ఉత్సాహం, నమ్మకం పెరుగసాగాయి. కష్టాలు ఉన్నాకూడ మనం పరిస్థితులను చక్కగా మార్చవచ్చుననే నమ్మకం కల్గింది. మరల ఇలా తెలిపారు. దేవుడు మనకు తోడుగా ఉన్నాడు. ఖలీఫా గారి సందేశం నా మనస్సును చలింప జేసింది. ఎందుకనగా శాంతియుత వాతవరణం ఒక ఉన్నత జీవితానికి చాలా ముఖ్యం. ఆ తరువాత వారు సేవకులను చాలా పొగిడారు. అబ్బుర పర్చేలా ఏర్పాట్లు చేశారు. ఆతిథ్యం కూడ గొప్ప ఏర్పాటు చేశారు. అన్ని చోట్ల చిరునవ్వు చిందించడమే కనిపించింది. మరల ఇలా తెలిపారు. జల్సా సాలాన లో చేసిన స్వచ్ఛంద సేవలు ప్రపంచానికి ఒక ఆదర్శం. దేవుని ప్రేమను అన్వేషించేవారికి ఒక గొప్ప పాఠం.

మరల అర్జెంటినాకు చెందిన మరియు యు.కేలో రాయబారిగా ఉన్నటు వంటి జావేర్ ఫిగోరా గారు కూడ జల్సా యొక్క మొదటి రోజు కార్యక్రమాలలో పాల్గొన్నారు. జల్సా యొక్క ఏర్పాట్లను మరియు పరిస్థితులను చూసి చాలా ప్రభావితులైనారు. ఆ తరువాత వారు జల్సాలో పాల్గొనడానికి వచ్చిన అర్జెంటినా

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)*

| **అహాదీస్ బోధనలు** | **"ఒక మునల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన మునల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబీహ్, కితాబుల్ అదబ్, బాబుల్ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)*

మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి లెటిన్ అమెరికన్ దేశాలకు చెందిన బృందాలను తమ రాయబార కార్యాలయానికి పిలిపించి ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారికి విందునిచ్చారు. అలా వారు ఇతర దేశాలకు చెందిన రాయబారులకు వారి రాయబార కార్యాలయాలలో నియమితులైన అధికారులకు జల్సా నిర్వాహణను గూర్చి పరిచయం చేయాలని భావించారు. ఇవి అహ్మదియ్య జమాఅత్ యొక్క బోధనలు. ప్రత్యేకించి ఆచరణాత్మక నడవడికను చూసి చాలా ప్రభావితులైనారు. ఆపై వారే స్వయముగా అన్ని విధాల సహాయ సహకారాలకు సిద్ధముగా ఉన్నాను అనే విషయాన్ని కూడ వ్యక్తపరిచారు. ప్రత్యేకించి రాజకీయ నాయకులు మరియు రాయబార కార్యాలయాలలో ఉన్నటు వంటి అధికారులకు జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయుటకు ప్రయత్నిస్తానని తెలిపారు.

చీలి నుండి ముగ్గురు వ్యక్తులు వచ్చారు. వీరందరు క్రైస్తవ ధర్మానికి చెందిన వారు. వారిలో డాక్టర్ నేస్తర్ సోటో క్రైస్తవ ఫాద్రి. పైగా థియాలోజన్ కూడ. చీలి లో ఒక క్రైస్తవ సంఘానికి నిర్మాత. ఇలా తెలిపాడు. జమాఅత్ యొక్క ఐక్యత మరియు పరస్పర ప్రేమాభిమానాలు నన్ను  చాలా ప్రభావితం చేశాయి.

మరల ఇలా తెలిపారు. నేను గత 40 సంవత్సరాలుగా ప్రపంచంలోని వివిధ క్రైస్తవ కార్యక్రమాలలో పాల్గొంటున్నాను. కాని అహ్మదియ్య జమాఅత్ జల్సాల వలే, ఇంత పెద్ద జల్సా, గొప్ప జల్సాను  అది కూడ స్వచ్ఛంద సేవకుల నిర్వాహనతో కూడిన దానిని ఇంతవరకు ఎక్కడా చూడలేదు. చాలా ప్రతిభ మరియు ప్రభావం గల వ్యక్తులు. అమెరికా యొక్క ప్రెసిడెంట్ మరియు అమెరికాకు చెందిన ప్రభుత్వ అధికారులతో కూడ వారికి సత్సంబంధాలున్నాయి. ఆయా దేశాలలో కూడ వీరు ధార్మిక ప్రజలను ఏకం చేసి ధార్మిక సమావేశాలను నిర్వహిస్తుంటారు. మరల ఇలా తెలిపారు. వారి దృష్టిలో మన జల్సాలు విజవంతం కావడానికి గల కారణం ఖిలాఫత్ వలన ఏర్పడిన ఐక్యమత్యమే.

(ఖిలాఫత్ కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన కొనసాగుతుంది). మరల వారు ఇలా తెలిపారు. జమాఅత్ స్థాపించబడి 130 సంవత్సరాలు కావడం, అయినా కూడ ఇప్పటి వరకు మనలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేకపోడం, నూతన సంఘాలుగా విడిపోకపోవడం వంటివి లేకపోవడం వారి దృష్టిలో ఇదొక అద్భుతం. మా ఓవెంజిలికల్ క్రైస్తవ సంఘాలు, అదే విధముగా ఇతర ఇస్లామీయ సంఘాలలో ఉన్న బలహీనమైన ఆంశమేమనగా, నాయకత్వం కోసం పరస్పరం తగాదలు, విభేదాలు. మరల ఇలా అన్నారు. అందుకు భిన్నముగా మీ జల్సాలు, వాటి ఏర్పాట్లు మరియు మీ కార్యక్రమాలను చూసినప్పుడు మీ జమాఅత్ ఒక శరీరం వలే ఉన్నదని అర్థమవుతుంది. ఖలీఫా ఆ శరీరానికి తల మరియు మేధస్సు లాంటి వారు. మిగిలిన జమాఅత్ మొత్తం శరీరానికి సంబంధించిన అవయవాలు. అవన్నియు మెదడు అందించే సిగ్నల్‌తో పనిచేస్తాయి.  మొత్తానికి ఖిలాఫత్ యొక్క ఈ ప్రాధాన్యతను అన్య మతస్థులు కూడ గుర్తిస్తున్నారు.

స్పేయిన్ నుండి ఒక ప్రచారం పొందుతున్న మిత్రుడు ఇలోయే పీరెజ్ గారు జల్సాలో పాల్గొన్నారు.  వారు ఇలా తెలిపారు. ఈ జల్సాలో నాకు ఒక చక్రవర్తి కంటే గొప్పగా ఆతిథ్యంను, గౌరవాన్ని ఇచ్చారు. చాలా బాగా చూసుకున్నారు. పూర్తిగా ఇంటి పరిసరాల వలే తోచింది. 40వేలకు పైబడిన ప్రజలకు జమాఅత్ స్వచ్ఛంద సేవకులు సేవలు అందించడం నిజంగా ఇదొక అద్భుతం. ఫోటో ప్రదర్శన సమయంలో నేను అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి చాలా విషయాలు తెలుసుకున్నాను. ఇది చాలా పవిత్రమైన మరియు సజీవమైన చరిత్ర గల భాగం. కార్యక్రమాల సమయంలో కూడ నేను అందరిలో సోధరభావాన్ని చూశాను. మరల ఇలా తెలిపారు. నేను అల్లాహ్‌తో అనుబంధీకుడిని అయ్యాను అని నేను మీకు ఖచ్చితముగా చెబుతున్నాను. నిజానికి నేను ముస్లింను కాను. కాని అల్లాహ్ వివిధ మతాలలో వివిధముగా ఉన్నాడు. నిస్సందేహముగా అల్లాహ్ మీకు తోడుగా ఉన్నాడు. అహ్మదీయులందరికి తోడుగా ఈ జల్సా కార్యాక్రమాలలో కనిపించాడు. ఆదివారం అహ్మదీయ సోదరులందరు తమ విశ్వాసాన్ని పునరుద్ధరించుకుంటున్న కార్యక్రమాన్ని చూసి నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. వారిలో అధికులు ఉద్వేగానికి గురి అయ్యి, సంతోషంతో ఏడ్చారు కూడ.  జల్సాలో ప్రసంగించిన ప్రసంగాలన్ని నాకు చాలా బాగా నచ్చాయి. వాటి వలన నేను కూడ సానుభూతి లేని ధర్మము అసలు ధర్మమే కాదు అనే సందేశంతో తిరిగి వెళ్ళాను. ఏ ముసల్మానుడైతే మానవ సమాజం పై కరుణను చూపడో అతడు స్వచ్ఛమైన ముస్లిం మరియు అల్లాహ్ దాసుడు కాలేడు. మస్జిద్‌లలో ధనవంతుడు, పేదవాడు అనే వ్యత్యాసం ఉండదు. నాకు అన్నింటి కంటే ఎక్కువగా నచ్చిన విషయమేమనగా (ఈ విషయాన్ని కూడ అతడు నాకు వ్రాసాడు) మిమ్ములను వ్యక్తిగతంగా కలుసుకోవడం. ఆ తరువాత అతడు తన టీషర్టుపైన సంతకం చేయమని అభ్యర్థించగా నేను సంతకం చేసి ఇచ్చాను.

కెనడా నుండి పార్లమెంట్ సభ్యులు క్లేసీబాక్ గారు జల్సాలో పాల్గొన్నారు. వారు ఇలా తెలిపారు. జల్సాలో పాల్గొనడం నా జీవితంలో ఒక గొప్ప విషయం. ఇక్కడ తమ మతం పట్ల విధేయత చూపుతూ మరియు స్వచ్ఛందముగా సేవ చేయాలనే పాఠం లభిస్తుంది. ఆ తరువాత అహ్మదియ్య జమాఅత్‌పై జరుగుతున్న దౌర్జన్యాన్ని గూర్చి కూడ మాట్లాడారు. ప్రపంచ ప్రజలందరు ఈ దౌర్జన్యానికి వ్యతిరేకముగా నిలబడాలి. అహ్మదీయ మిత్రులకు తోడుగా నిలవాలి. అహ్మదియ్య న్యాయవాదులకు తోడుగా నిలవాలి. అహ్మదియ్య మస్జిద్‌లను కూల్చివేస్తున్నారు. ఈ విషయంలో మనం గొంతు ఎత్తవలెను. ఆ తరువాత ఒక డైరి తీసుకొని వచ్చాడు. జల్సా కార్యక్రమాల నోట్స్ తీసుకోవాలనుకున్నాడు. కాని ఉపన్యాసాలు వింటుండగా వచ్చిన శ్రద్ధ, ఏకాగ్రతతో నోట్స్ తీసుకోవాలనే ఆలోచననే మర్చిపోయాను.

కెనడా నుండి ఎండ్‌జిన్స్ జాతికి చెందిన ప్రముఖ నాయకురాలు ఆలే బిఅర్ గారు వచ్చారు. వారు ఇలా తెలిపారు. ఈ సంవత్సరం నేను నా అనేక మంది ఎండ్‌జిన్స్ జాతికి చెందిన ప్రజలతో జల్సాలో పాల్గొనడం నిజంగా నాకు చాలా సంతోషాన్ని కల్గించింది. అంతర్జాతీయ్య బైఅత్ కార్యక్రమము చాలా ఉత్సాహంను కల్గించింది. నేను నా జీవితంలో ఇలాంటి కార్యక్రమాన్ని ఎన్నడు చూడలేదు. ఈ కార్యక్రమము ప్రతి మానవున్ని ఇతర మానవునికి దగ్గర చేస్తుంది. అందరు ఉద్వేగానికి గురైయ్యారు. నేను కూడ ఉద్వేగానికి గురై ఏడ్చాను కూడ.

అంతర్జాతీయ బైఅత్ విధానం మా ప్రార్థన విధానాలతో కొంత మేరకు కలుస్తుంది. కాని నేను మా ప్రార్థనల విధానంలో ఎన్నడు కూడ ఇంతటి అనగా అంతర్జాతీయ్య బైఅత్ కార్యక్రమంలో కనిపించినంత ఆధ్యాత్మికతను  చూడలేదు.

నేను నాకు తోడుగా ప్రేమాభిమానాలను, శాంతి సామరస్యతల సందేశాన్ని తీసుకవెళ్ళుచున్నాను. మరల ఇలా తెలిపారు. మా జాతి ప్రజలకు మీ సందేశమైన " అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు " ను అందిస్తాను. ఇక్కడకు రావడం నిజంగా నాకు చాలా గర్వకారణముగా ఉన్నది.

హెద్రూస్‌కు చెందిన ఒక మహిళ టీవి యాంకర్ తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు. నేను వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలను శ్రద్ధతో విన్నాను. జల్సాలో పాల్గొన్నాను. ఉపన్యాసకుల ఉపన్యాసాలను విన్నాను. నాకు ఇంతటి గొప్ప అవకాశం లభించినందుకు నాకు నేను చాలా అదృష్టవంతురాలిగా భావిస్తున్నాను. చాలా మందిని కలిసే అవకాశం నాకు లభించింది. వారిలో నిస్వార్థమైన సేవా దృక్పథాన్ని చూశాను. విధేయతను చూశాను. నేను ఇప్పటి వరకు ఎక్కడ చూడని పటిష్టమైన కట్టుదిట్టతతో కూడిన క్రమశిక్షణను ఇక్కడ చూశాను. మహిళా ప్రాంగణంలో నా ప్రసంగం తరువాత ఆ మహిళ మరల ఇలా తెల్పింది. మా హిండోర్స్‌లో కూడ ఇలాంటి ప్రసంగ ఆవసరం ఉన్నది. మహిళ హక్కుల విషయంపై నేను ఒక ప్రత్యేక వీడియో తయారు చేస్తాను. తద్వారా ప్రజలకు కూడ చాలా సులువుగా ఈ విషయాలు అర్థమవుతాయి.

టర్కి నుండి ప్రింటింగ్ ప్రెస్ విభాగానికి చెందిన కొందరు యజమానులు కూడ జల్సాలో పాల్గొన్నారు. వారు అక్కడ మన జమాఅత్‌కు చెందిన కొన్ని పుస్తకాలను మరియు లిటరేచర్స్‌ను ముద్రించారు. ఖుర్‌ఆన్ కరీంను కూడ చాలా ఆకర్శనీయముగా అక్కడ ముద్రించారు. మీరు బుక్‌స్టాల్‌లో చూసే ఉండవచ్చును. ఈ యజమానులు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి  మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కోరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

జల్సాలో పాల్గొన్నారు. వారి డైరెక్టర్ ఇలా తెలిపారు. ఇంత పెద్ద సమావేశాన్ని ఇంతగా వాతవరణం సహకరించకున్నా కూడ మీరందరు ఎలాంటి పెద్ద సమస్యను రాకుండా ఎంతో చక్కగా నిర్వహించారంటే నిజంగా ఇది ఆశ్చర్యకరమైన అంశం. మరల ఇలా తెలిపారు. ఇక్కడ నేను చూసిన అద్భుతమైన దృశ్యమేమనగా (ఇది కూడ ఇతరులపై చాలా ప్రభావాన్ని చూపుతుంది. మౌన ప్రచారంగా నిలుస్తుంది) ఇంత పెద్ద సమావేశంలో ఎవరు కూడ సిగిరేట్ త్రాగడంను నేను చూడలేదు. విధులు నిర్వహిస్తున్న సేవకుల ఆదేశాలను ప్రజలు ఎంతో క్రమశిక్షణతో, పద్దతితో విధేయతతో పాటిస్తున్నారు. ఇది కూడ చాలా ఆశ్చర్యకరమైన అంశం. చిన్న పిల్లలు, సేవకులు, యువకులు, బాలురు మొ॥ వారి సూచనలను కూడ పెద్దలు సవినయంగా పాటిస్తున్నారు. ఇది కూడ చాలా ఆశ్చర్యకరమైన అంశం.

వెరొక కంపనీకి చెందిన మరొక డైరెక్టర్ ఇలా తెలిపారు. జమాఅత్ ఇంత పెద్ద స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని నేను ఊహించలేక పోయాను. ప్రదర్శనశాలలో వారు అమరుల ఫోటోలను చూశారు.నేటి కాలంలో ఇంత ధారుణంగా ముసల్మానులపై అది కూడ ఒక ముస్లిం దేశంలో ఇస్లాం పేరున దౌర్జన్యం జరుగుతుందా? అని విస్తుపోయారు .తండ్రి కొడుకు ఇద్దరు వచ్చారు. జల్సా రోజులలోనే మాకు ఒక ముఖ్యమైన బిజినెస్ సమావేశం ఉండెను. కావున మేము ఈ జల్సాకు రావాలనే ప్రోగ్రాంను నిశ్చయించుకోలేదు. కాని ఏదో కారణం వలన బిజినెస్ సమావేశం రద్దు చేయబడింది. అప్పుడు మేము జల్సాలో పాల్గొనాలనే ప్రోగ్రాంను ఏర్పాటు చేసుకున్నాము. ఇది చాలా గొప్ప కార్యక్రమం. ఎందుకనగా దీనిని జీవితంలో ఎన్నడు మర్చిపోలేము.

లట్వియా నుండి ఒక సామాజిక కార్యకర్త జల్సా సాలానలో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు. అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి నాకు ఎక్కువ అవగాహన లేదు. కాని జల్సా వలన నేను ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను గూర్చి చాలా విషయాలు తెలుసుకున్నాను. నేను తిరిగి వెళ్ళిన తరువాత ఖుర్‌ఆన్ షరీఫ్‌ను అధ్యాయణం చేస్తాను. ఇస్లాంను గూర్చి నా విజ్ఞానాన్ని , అవగాహనను పెంచుకుంటాను. జల్సా సాలాన ఏర్పాట్లు చాలా శాంతిప్రదముగా, పవిత్రముగా ఉన్నాయి. ప్రతి ఒక్కరు చిరునవ్వు చిందిస్తూ కనిపించారు. సేవకులు మా ప్రతి అవసరాన్ని తీర్చారు. మరల ఇలా తెలిపారు. జల్సా సాలాన యొక్క ఆతిథ్యం మరియు వ్యవహార శైలి వలన నా మనస్సు నిండిపోయింది. కాని వాటిని పదాల రూపంలో బయటికి వ్యక్తపర్చలేక పోవుచున్నాను.

ప్రపంచంలో టీవి ముందు కూర్చొని జల్సా కార్యక్రమాలను వినేవారు కూడ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. కొన్నింటిని మీ ముందు ప్రస్తావించుతాను.

కాంగో బ్రెజిల్ నుండి మన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసారు. ఒక క్రైస్తవ మిత్రుడైన మిష్టర్ క్రైయిస్ట్‌ను జల్సా కార్యక్రమాలను వీక్షించడం కోసం ఆహ్వానించాము. జల్సా ముగింపు సమావేశం విన్న తరువాత ఇలా అన్నారు. ఒకవేళ ప్రపంచంలో ఉన్నటు వంటి ప్రతి ప్రభుత్వం ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచంలో పేదరికమే ఉండదు. చివరికి రాత్రి వేళ అయిన ఏ ఒక్కరు ఆకలి కడుపు పడుకోరు. మరల ఇలా తెలిపారు. ముస్లిం ఖలీఫా తమ ప్రజల పట్ల శ్రద్ధ చూపినట్లుగా మన పాలకులు కూడ ఇలా ప్రజల పట్ల శ్రద్ధ చూపినచో మన ప్రపంచం స్వర్గధాయకం అవుతుంది. మరల ఇలా తెలిపారు. ఈ ఉపన్యాసాలను విన్న తరువాత నా మనస్సుకు ప్రశాంతత లభించింది. మన ఖలీఫా గారు ఇస్లాం బోధనలను గూర్చి వివరించడం వలన మనస్సుకు సంతృప్తి కల్గింది. మన ఖలీఫా అని నేను ఎందుకు అన్నాను అనగా నేటి నుండి నేను కూడ మీలో ఒకరిగా ఉంటాను. అందువలన వారు నాకు కూడ ఖలీఫాయే.

లటోయా నుండి జల్సా సాలానాలో పాల్గొనడానికి వచ్చిన ఒక సామాజిక మహిళా కార్యకర్త ఎగిజా ఉజానే గారు ఇలా తెలిపారు. మేము ఇక్కడికి వచ్చిన నాటి నుండి ఎంతో అందమైన, ప్రశాంతమై వాతవరణంలో ఉన్నాము. ప్రతి ఒక్కరి ముఖము చిరునవ్వుతొ కళకళలాడుతుంది. విచిత్రమైన ప్రశాంతత మనస్సుకు దక్కింది.

నేను తిరిగి మా ప్రాంతానికి వెళ్ళినచో మరల పాత వాతవరణమే దక్కుతుందని నేను కలవర పడుతున్నాను. అక్కడ క్షణంక్షణం టెన్షన్, ప్రజలు కన్నులు ఆర్పకుండా చూస్తుంటారు.

ఐస్‌లాండ్ నుండి ఒక ఫెడరేషన్ ఫర్ వరల్డ్ పీస్ సంఘానికి చెందిన ఒక మిష్నరీ పోల్ హర్మేన్ గారి కుటుంబం కూడ జల్సాలో పాల్గొన్నది. వారు ఇలా తెలిపారు. నేను జల్సాలో పాల్గొన్న ప్రతి క్షణం ప్రారంభం నుండి చివరి వరకు చాలా అద్భుతంగా ఉన్నది. నేను కలిసిన ప్రతి జమాఅత్ సభ్యుడు సున్నిత స్వభావంను , మృదుత్వంను, ఇతరుల మంచి చెడులను ఆలోచించే, సేవ చేసే స్వభావంను కల్గియున్నారు. బస చేయుటకు కూడ చాలా గొప్ప ఏర్పాట్లు చేశారు. ఇవన్నియు మర్చిపోలేని 3 రోజుల అతి ప్రధానమైన జ్ఞాపకాలు. ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనే సభ్యులను దృష్టియందుంచుకొని చేసిన ఈ ఏర్పాట్లు చాలా అద్భుతముగా ఉన్నాయి.నా దృష్టిలో సేవకులు ఎంతటి అనుభవాన్ని కల్గియున్నారనగా వారిని ఎంత ఒత్తిడికి గురి చేసిన కూడ వారు భయపడకుండా ఆ పనిని పూర్తి చేయగలరు. జల్సాలో పాల్గొన్నవారి సహకారం కూడ ఒక గొప్ప నిర్వాహణ భాగమే. వారు ఇంత గొప్ప ఏర్పాట్లు చేశారంటే దీని అర్థం జమాఅత్ సభ్యుల సుగుణాలు చాలా ఉన్నతమైనవి అని నేను భావిస్తున్నాను. ఇవన్నియు ఒక ఎత్తు అయినచో వారందరు తమ బోధనలకు అనుగుణంగా నడుచుకోవడం మరొక ఎత్తు. అతిథుల మరియు ఆతిథ్యం ఇచ్చువారి ఈ వ్యవహార శైలి కూడ ఇతరులపై ప్రభావం చూపుతుంది. ఉపన్యాసాల అనువాదంను గూర్చి కూడ తెలిపారు. కొన్ని సందర్భాలలో అనువాదంను అర్థం చేసుకోవడంలో నాకు కొంత ఇబ్బంది కలిగేది. కాని నేను అర్థం చేసుకోగల విషయాలను అర్థం చేసుకొని చాలా ఆనందించాను.

హాలెండ్‌కు చెందిన మరొక న్యాయవాది కూడ తమ అభిప్రాయాన్ని పై విధముగానే తెలిపారు.

హేటికి చెందిన జ్యుడిష్యరి పోలీస్ అధికారి పీరే ఇమాన్యుయెల్ గారు ఇలా తెలిపారు. అంతర్జాతీయ్య అహ్మదియ్య ముస్లిం జమాఅత్ యొక్క యు.కే జల్సా సాలానలో పాల్గొన్న సభ్యులలో నేను కూడ ఒకరిగా ఉండడంను నేనొక గొప్ప అదృష్టముగా భావిస్తున్నాను. ఒక క్రైస్తవుడిగా నేను ఈ జల్సాలో పాల్గొని కేవలం ఇస్లాంను గూర్చియే కాకుండా వివిధ ధర్మాలను గూర్చి కూడ చాలా విషయాలను నేర్చుకున్నాను. వివిధ మతాలకు చెందినవారు, సమాజానికి చెందిన వారు, భాషలకు చెందినవారు, వివిధ సాంప్రదాయాలకు చెందినవారు, వివిధ ఆచార వ్యవహారాలకు చెందినవారు అయినా కూడ అందరు ఒకే సమాజానికి చెందినవారి వలే ఉన్నారు. ఇది చాలా విచిత్రమైన దృశ్యం. నిశ్చయముగా ఇది గర్వించదగిన, ఆచరించవలసిన అంశం.

మరల ఇలా తెలిపారు. నేను జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదీయులు చూపిస్తున్న ఈ విధేయత మరియు తమ ధర్మం పట్ల ఉన్నటువంటి గౌరవం, విధి నిర్వాహణ వెనుకాల వీరి మనస్సులో ఎక్కడైన దాంభికము ఉండకపోవచ్చునా? అని ఆలోచించాను. అన్వేషణ ప్రారంభించాను. అప్పుడు నా మనస్సులో అహ్మదియ్యుల మధ్యలో ఉన్నటువంటి సోదరభావం, ఐక్యత, దాంభికమనే పదంను వారి నిఘంటువు నుండే తీసివేశారనే భావన కల్గింది. ఈ ప్రభావం కూడ ప్రతి అహ్మదీయుని విశ్వాసాన్ని కాపాడునట్టిదై ఉండవలెను. మరల ఇలా తెలిపారు. నేను నా దేశానికి తిరిగి వెళ్ళుతున్నప్పుడు ఈ ప్రేమాభిమానాలను, శాంతియుత బోధనలను, ఇతరుల మనోభావాలను దృష్టియందుంచుకోవడం, విశ్వాసం, విధేయత, పరోపకారం వంటి సందేశాలను తీసుకొని వెళుతాను. ఇవన్నియు నాకు ఈ మర్చిపోలేని మూడు రోజులలో దక్కినాయి.

ఆస్ట్రేలియా నుండి వచ్చిన ఒక నూతన అహ్మదీయుడు బిలాల్ ఖూదున్ గారు ఇలా తెలిపారు. ఈ భావన ఎల్లప్పుడు నాతోనే ఉంటుంది. అమితమైన ఆశ్చర్యం. క్రమశిక్షణ, క్రమబద్ధత, సోదర భావంను ఎన్నడు మర్చిపోలేను. అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమంలో నేనుకూడ పాల్గొన్నాను. నాకొక నూతన






అనుభూతిని ఇచ్చింది. ఆ కార్యక్రమం ద్వారా నా విశ్వాసం కూడ పటిష్ఠతకు చేరుకుంది. ఒక సంతృప్తి లభించింది.

మాయుట్ ఐలాండ్ నుండి యూనుస్ గారు జల్సాలో పాల్గొన్నారు. వారు ఇలా తెలిపారు. నేను జల్సాలో మొదటిసారిగా ప్రవేశించినప్పుడు నాపై ఏదో అద్భుత శక్తి ఆవహించినట్లుగా నా మనస్సు భావించింది. జల్సా ఏర్పాట్లును చూసి నేను ఆశ్చర్యపోయాను. నేను గతంలో జల్సాను గూర్చి విన్నాను. కాని పాల్గొన్న తరువాత పూర్తిగా ఒక మహత్యమును చూస్తున్నాను.

మరల జల్సా కార్యక్రమాలను చూసి బైఅత్ చేసిన సంఘటనలు కూడ ఉన్నాయి.

గనీ బసావుకు చెందిన ఒక వ్యక్తి జల్సాకార్యక్రమాలను చూసి బైఅత్ చేశాడు. తంజానియాకు చెందిన అమీర్ గారు ఇలా వ్రాసారు. అక్కడ కూడ ప్రజలు ఎంటిఏ ద్వారా కార్యక్రమాలను చూసి, బైఅత్ చేశారు. మూసా గారి వివాహం 1970లో ఒక అహ్మదీయేతర మహిళతో జరిగింది. వారి శ్రీమతి కూడ ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించాలని వారు ప్రయత్నిస్తూ, దుఆలు చేస్తూ వచ్చారు. కాని వారి శ్రీమతి బైఅత్‌చేయుటకు సుముఖతను చూపడం లేదు. ఈ సంవత్సరం వారి కుటుంబం జల్సా కార్యక్రమాలను ఎంటిఏ ద్వారా చూశారు. వారి శ్రీమతి కూడ వారితో కలిసి కార్యక్రమాలను చూసింది. అంతర్జాతీయ్యబైఅత్ కార్యక్రమంలో కూడ పాల్గొన్నది. అంతర్జాతీయ్య బైఅత్ కార్యక్రమం తరువాత ఇలా తెల్పింది. ఈ జల్సా నాపై ఒక ప్రత్యేకమైన ప్రభావాన్ని చూపింది. వర్తమాన ఖలీపా గారి ప్రసంగాలు నాలో ఒక నూతన మార్పును కల్గించాయి. నేను అంతర్జాతీయ్య బైఅత్ కార్యక్రమం కంటే ముందే జమాఅత్‌లో చేరిపోవాలని నిశ్చయించుకున్నాను. ఈ విధముగా జల్సా శుభముల వలన వారి శ్రీమతి అహ్మదియ్యత్‌ను స్వీకరించింది. ఇలాంటి సంఘటనలు చాలా ఉన్నాయి. అవన్నియు జల్సా తరువాత అందినాయి, ఇప్పటికి అందుతున్నాయి. జల్సా కార్యక్రమాలను విని చాలా మంది బైఅత్ చేశారు.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను ముందుగా తెల్పినట్లుగా అనేక సంఘటనలు ఉన్నాయి. అభిప్రాయాలు ఉన్నాయి. వాటి అన్నింటిని ఇక్కడ ప్రస్తావించడం సాధ్యం కాదు. అహ్మదీయుల జీవితాలు కూడ ఈ జల్సా తరువాత అల్లాహ్ తాలాతో ముడిపడి ఉండునట్లుగా జల్సా ఫలితాలను అల్లాహ్ తాలా అనుగ్రహించు గాకా!. వారి విశ్వాసం, నమ్మకంను పెంచును గాకా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ ఉద్దేశాన్ని నెరవేర్చువారు అవుదురు గాకా!. ఇతరులపై కూడ తాత్కాలిక ప్రభావాన్ని చూపడం కాకుండా శాశ్వితముగా వారి కన్నులను తెరిపించు విధమైన ప్రభావాన్ని చూపించుగాకా!. ఇస్లాం బోధనలనే వారు తమ మరియు ప్రాపంచిక మోక్షానికి మూలంగా భావించునట్లు చేయుగాకా!.

మీడియా ద్వారా కూడ జల్సా కార్యక్రమాలను చూడడం, వినడం జరిగింది. దీని ద్వారా ఈ సంవత్సరం చాలా విశృతముగా జమాఅత్ పరిచయం పెరిగింది. ఆఫ్రీకా ఖండానికి చెందిన 24 చానెల్స్ ఉపన్యాసాలన్నింటిని ప్రసారం చేశాయి. ప్రత్యేకించి నా ప్రసంగాలన్నింటిని ప్రసారం చేశాయి. చాలా దేశాలు ఈ కార్యక్రమాలను చూశాయి. 40 మిలియన్ కంటె ఎక్కువ మంది ఈ కార్యక్రమాలను చూశారు. పాత్రికేయులు మరియు మీడియా సెంటర్లను కూడ ఏర్పాటు చేయడం జరిగింది. వాటిలో 23 మంది మీడియా డైరెక్టర్లు, పాత్రికేయులు పాల్గొన్నారు. ప్రతి రోజు నివేదికలను తయారు చేసేవారు. అలా 72 న్యూస్ నివేదికలను తయారు చేశారు. సుమారుగా అవి 50 మిలియన్ ప్రజల వరకు చేరుకున్నాయి.

41 వెబ్‌సైట్ల ద్వారా వార్తలను ప్రసారం చేయడమైనది. ఆయా వెబ్‌సైట్లను చదివేవారి సంఖ్య 19 మిలియన్‌లకు పైబడి గలదు. జల్సాను గూర్చి వార్త పత్రికలలో ప్రచురితమైన కథనాల సంఖ్య 15. వాటిని చదివే వారి సంఖ్య 5 మిలియన్ వరకు గలదు. రేడియో స్టేషన్‌ల ద్వారా 37 వార్తలను ప్రసారం చేయడమైనది. గతంలో 33 వార్తలను ప్రసారం చేయగా ఈ సంవత్సరం 37 వార్తలను ప్రసారం చేశారు. వీటిని వినే వారి సంఖ్య 8 మిలియన్‌లకు పైబడి గలదు. తమ అభిప్రాయాలను కూడ ప్రజలు వ్యక్తపరిచారు. 20 లక్షల మంది వరకు జమాఅత్ సందేశం చేరింది.

అసంఖ్యామైన టీవి చానెల్స్ ఉన్నాయి. వాటిలో బిబిసి చానెల్ కూడ ఉన్నది. యు.కే కు చెందిన అనేక ఇతర టీవి చానెల్స్ కూడ ఉన్నాయి. ప్రపంచానికి చెందిన ఇతర న్యూస్ చానెల్స్ ఉన్నాయి.

మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జల్సా వార్తలు ప్రజల వద్దకు చేరుకున్నాయి. జమాఅత్‌ను గూర్చిన పరిచయం జరిగింది. ఇస్లాంను గూర్చిన పరిచయం జరిగింది. కావున అల్లాహ్ తాలా ఈ జల్సాకు అన్ని విధాలుగా శుభములను కల్పించుగాకా!.

---

(12వ పేజి తరువాత) హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లనిరి. " ఒకవేళ ప్రథమ సంవత్సరము 12 సార్లు ప్రకటణలు ప్రచురించినచో ఆ తరువాత సంవత్సరములో మూడు సార్లు ప్రకటణలు ప్రచురించినను. అవి రెండు లేదా మూడ పేజిల ప్రచురణలే అయినను, వాటిని రెండు లక్షలు లేదా మూడు లక్షల సంఖ్యలలో ప్రచురించినచో వాటి ప్రభావం ఎలా ఉండునో మనకు త్వరగా తెలిసి వస్తుంది."
(అల్‌ఫజల్ 11, జనవరి 1952, సంపుటి 6/46 సంచిక 10, పుట 4)

నేడు లక్షల సంఖ్యలలో ప్రచురించడం వలన బహిర్గతమయ్యే ప్రభావంను మనము చూస్తునే ఉన్నాము. అందువలన కొందరు వ్యక్తులు కొన్ని సందర్భాలలో వార్త ప్రతికలో ప్రకటణలు ఇవ్వడం వలన లాభము ఏమిటని? ప్రశ్నించెదరు. ప్రకటణల ద్వారా తప్పకుండా ఫలితము ఉంటుంది. ఎందుకనగా ఆ వార్త పత్రికల ద్వారా ప్రజలలో జమాఅత్ యొక్క పరిచయం పెరుగుతుంది. అదే కర పత్రముల ద్వారా రెండు మాసములలో ఎంత స్థాయిలో మనము జమాఅత్ సందేశమును చేరవేయగలమో, వార్త పత్రికల ద్వారా కేవలం ఒక్క రోజులోనే మనము ఆ సందేశమును చేరవేయగలము. అల్లాహ్ తాలా దయ వలన నేటి కాలంలో వార్త పత్రిక ద్వారా అధికంగా సందేశమును చేరవేయ గలము. నేను తెల్పినట్లు అనేక ప్రాంతాలలో ప్రచారం ఈ విధముగానే కొనసాగుతున్నది.

జమాఅత్ యొక్క ప్రెస్ & మీడియా శాఖ ద్వారా కూడ చాలా విషృత స్థాయిలో ప్రపంచములో అన్ని చోట్ల అల్లాహ్ తాలా అనుగ్రహం వలన సందేశం చేరవేయుటలో కీలక పాత్రను పోషించుచున్నది. కావున ప్రచార విభాగం వారు ఈ పరిచయాల నుండి అధికంగా లాభాలు పొందుటకు ప్రయత్నించాలి. అంతేగాకుండా ఈ మాధ్యమాల ద్వార ఇస్లాం యొక్క వాస్తవమైన బోధనలను వ్యాపింప జేయవలెను. ఒక సారి పత్రికలో ప్రచురించాము కదా అని అలసత్వం వహించ కూడదు, ఆ ప్రచురణ ద్వార ప్రచార కార్యక్రమమును కొనసాగించవలెను. ఆ పరిచయంను ప్రచారం కొరకు వినియోగిస్తు, అందుకు తగిన నూతనమైన మార్గాలను అన్వేషించవలెను.

బాలల శిక్షణ కొరకు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సారి ఒక వ్యాసము వ్రాసిరి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక కథను వ్రాసిరి. వారిట్లు వ్రాసిరి. "గౌ॥ గొప్ప ఇమామ్ నా విన్నపముపై నాకు 5 సెప్టెంబర్ 1898 తేదీన అసర్ నమాజ్ తరువాత నాకు ఒక కథను వినిపించిరి. అల్లాహ్ తఆలాను నమ్మడం వలన, విశ్వసించడం వలన, నిజమైన ధర్మబద్ధత అల్లాహ్ తఆలా అతని సంరక్షకుడిగా అయ్యేంత అర్హునిగా చేయును. ్లచుండెను. ఒక అడవి నుండి వారు వెళ్లిరి. అక్కడ ఒక దొంగ యుండేవాడు. వచ్చి పోయె ప్రతి ప్రయాణికున్ని అతడు దోచుకునేవాడు. అతని అలవాటు ప్రకారము ఆ




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

సత్పురుషున్ని కూడ దోచుకోసాగెను. అప్పుడు ఆ సత్పుర్పుషుడు ఇట్లనెను. وفی السماء رزقکم وما توعدون (అజ్జారియాత్:23) అనగా "నీ ఆహారము ఆకాశము నుండి వచ్చునని నీవు వాగ్దానము చేయబడితివి". కాని సత్కార్యములు చేయుట అనివార్యము. నీ ఆహారము ఆకాశములో గలదు. కాని నీవు అల్లాహ్ తఆలాను నమ్మి ధర్మబద్ధత పాటించుము. దొంగతనము వీడినచో అల్లాహ్ తఆలా నీ అవసరాలను పూర్తి చేయును, దొంగ ప్రభావితమై ఆ సత్పురుషున్ని వదిలిపెట్టెను. వారి మాటను కూడ ఆచరించడం మొదలు పెట్టెను. తద్వారా అతనికి బంగారము, వెండి పాత్రలలో రుచికరమైన వివిధ భోజనములు లభించడం మొదలయ్యెను. గతములో అతడు దొంగతనమునకు పాల్పడేవాడు, కానిప్పుడు దొంగతనము వీడి అల్లాహ్ తఆలాను నమ్మినందున బంగారము, వెండి పాత్రలలో భోజనము లభించడం మొదలయ్యెను. ఆహారము తినే పాత్రలను అతడు తన గుడిసె బయట పడేసేవాడు. దైవికముగా మరల అదే సత్పురుషుడు అక్కడి నుండి వెళ్లెను. ఇప్పుడు ఎంతో సత్కార్యునిగా మారిన ఆ దొంగ విషయము మొత్తం ఆ సత్పురుషునికి తెలిపెను. నాకు మరో సూక్తి చెప్పమని అనెను. ఆ సత్పురుషుడు فورب السماء والارض انه لحق (అజ్జారియాత్:24) అనగా భూమ్యాకాశముల సంరక్షకుని ప్రమాణముగా ఇది సత్యమని అనెను. ఈ పవిత్ర పదములు విని అతనిపై ఎంత ప్రభావము పడెననగా అల్లాహ్ తఆలా వైభవమును గుర్తు చేసుకొని అతడు తల్లడిల్లి ప్రాణాలర్పించెను".

ఎనిమిది తొమ్మిది సంవత్సరముల వయసు గల ఒక బాలునికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కథ వినిపించిరి. అనంతరం వారు కూడ తమ వ్యాసములో "ధర్మబద్ధత అవలంభించినచో ఎటువంటి ధనము లభించునని బాలలకే తెలుపుచున్నారు. భూమ్యాకాశములలో నివసించుచున్న వారందరిని అల్లాహ్ తఆలాయే పోషించుచున్నాడనుటలో అనుమానము లేదు. అతడు పవిత్ర, నిజమైన అల్లాహ్. అతడే మనందరిని పోషించుచున్నాడు. ఆ అల్లాహ్ తఆలాతోనే భయపడుము, అతన్నే నమ్ముము, సత్కార్యములను చేయుము".(అల్ హకం 6, 13 సెప్టంబర్ 1898 సంపుటి 2, పుట 26-27, పుట 11)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హయాంలో బాలల స్థితి ఇట్లుండెను. నేడు పెద్దలు కూడ అర్థము చేసుకొనుటకు కష్టమైన పాఠములు ఆ కాలములో వినిపించేవారు. కనుక మనలోని ప్రతి ఒక్కరు దీనిని గుర్తుంచుకోవలెను. నిష్టాపరతపై నడుచుటకు ప్రయత్నించవలెను. అతడే మనలను పోషించుచున్నాడని, మనకు ఆహారము నొసంగుచున్నాడని అల్లాహ్ తఆలాపై మనకు నమ్మకము యుండవలెను. దీనిపై ఆచరించవలెను. నిస్సందేహముగా అతడే పవిత్రమైన దేవుడు. అతనితోటే మనము భయపడవలెను, అనుక్షణం అతన్నే యాచించవలెను, అతని ఎదుటే మోకరిల్లవలెను, అతన్నే సదా నమ్మవలెను, ఈ సత్కార్యమును ఒక ముస్లిం తప్పక అవలంభించవలెను, విశ్వసించవలెను, దీనిని పాటించవలెను.

ఈ పాఠము పిల్లలకంటే ఎక్కువ పెద్దలకు అవసరమైనది. నేడు మనము ఈ విషయములను మరచిపోతున్నాము, కొన్ని సార్లు కొందరు నిష్టాపరత నుండి దూరమగుచున్నారు, అల్లాహ్ తఆలా కంటే ప్రజల పై కొన్ని సార్లు ఎక్కువ నమ్మకం కలగును. అసలు నమ్మకము అల్లాహ్ తఆలాపై యుండవలెనని వారు గుర్తుంచుకోవలెను. ఈ నిస్టాపరత మనందరిలో ఏర్పడుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! (ఆమీన్).

**(మల్ఫూజాత్ 1వ పేజి తరువాత)**

అనే విషయాన్ని తెల్పడం కోసమే ఖుర్ఆన్ కరీంలో ఈ అంశాన్ని ప్రస్తావించడం జరిగింది. లో ఉన్న ఆంతర్యం. వాస్తవమేమనగా అల్లాహ్ తాలా సంకేతాలు ఎంతో స్పష్టముగా స్వచ్ఛముగా ఉంటాయి. కాని వాటి వలన ఒకవైపు దైవాంక్ష నెరవేరడంతో పాటు మరోకవైపు ఆ ప్రవక్త సమాజం పరీక్షకు గురి అవుతుంది. అందుకే వాటిలో కొన్ని ఆంశాలు తమతో పాటు ఒక పరీక్షను వెంటపెట్టుకొని ఉ ంటాయి. మరొక ముఖ్యమైన విషయమేమనగా సంకేతాలను చూడాలనుకునే వారు తొందరపాటు వలన సదుద్దేశంను కల్గియుండే భాగ్యాన్ని పొందరు. వారి స్వభావంలో అనుమానం మరియు అపోహను జనింపజేయు లక్షణం ఉంటుంది. అందుకే వారు సంకేతాలను చూపించమని అడుగుతుంటారు. అందువలనే వారికి సంకేతాలు చూపించిన కూడ అనవసరమైన కారణాలను చూపడం ప్రారంభిస్తారు. కొన్నిసార్లు వాటిని మంత్రనేపమని, మరొక నేపమని పేర్లు పెడుతుంటారు. మొత్తానికి అనుమానంను కల్గించు స్వభావం వారిని సత్యం నుండి దూరంగా తీసుకవెళు ్ళతుంది. అందుకే నేను మీకు చేయు హితోపదేశమేమనగా, మీరు కూడ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు మరియు అనుచరులు కల్గియున్నటు వంటి విశ్వాసాన్ని కల్గియుండండి. అనుచరులలో సదుద్దేశం మరియు సహనం రెండు ఉన్నాయి. పైగా వారు అనేక శుభములకు మరియు అనుగ్రహాలకు నాంది పలికిన వారు. సంకేతాలను చూసిన తరువాత విశ్వసించడం, నమ్మడం వంటివి తమ విశ్వాసాన్ని కట్టిపడేసినట్లుగా చేసుకోవడమే అనబడుతుంది. ఇది ఒక బలహీనత. సాధారణముగా ఇలాంటివి ప్రయోజనాన్ని చేకూర్చవు. ఆc కాని మానవుడు సదుద్దేశంతో విశ్వసించినచో అప్పుడు అల్లాహ్ తాలా కూడ అట్టి విశ్వాసుడికి తన సంకేతాలను చూపుతాడు. అవి వారి విశ్వాస పటిష్టతకు కారణ మవుతాయి. వారి ఆత్మనూన్యత కూడ పెరుగుటకు కారణమవుతాయి. అవే వారిని సంకేతాలుగా దేవుని గుర్తుగా నిలుచునట్లు చేస్తాయి. ఈ కారణం చేతనే నిర్దిష్ట సంకేతాలను ఏ ప్రవక్త కూడ చూపలేదు. ఒక సత్యవంతుడైన విశ్వాసి ఎన్నడు కూడ సంకేత దర్శనానికి తన విశ్వాసాన్ని ఆధారం చేసుకోకూడదు.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 496, ప్రచురణ 2018, ఖాదియాన్).**

---

**(తఫ్సీర్.... 1వ పేజి తరువాత)**

**వ అల్లమక మాలం తకూన్ తఅలము వ కాన ఫజ్లుల్లాహి అలైక అజీమ** (అన్నిసా: 114) అనగా ఓ ప్రవక్తా! మేము నీకు ఇంతకు ముందు తెలియని విషయాలను గూర్చి నేర్పించాము. ఈ విధముగా మేము నిన్ను చాలా గొప్పగా అనుగ్రహించాము. అదే విధముగా **వ ఉల్లిమ్ తుమ్ మ్మాలమ్ తఅలమూ అన్తుమ్ వలా ఆబాఉకుమ్** (అన్ఆమ్:92) అనగా ఈ ప్రవక్త ద్వారా ఇంతకు ముందు పూర్వికులకు నేర్పబడని విజ్ఞానమును మీకు నేర్పబడి యుండెను. పూర్వీకులలో మూసా మరియు ఈసా లు కూడ ఉన్నారు. అదే విధముగా **వ ఇన్నక లతులఖ్ఖల్ ఖుర్ఆన మిన్ల్లదున్ హకీమిన్ అలీమ్** (నమల్: 07) అనగా నీకు ఖుర్ఆన్, విజ్ఞానము మరియు వివేకములు అల్లాహ్ తాలా వైపు నుండి నేర్పించబడుతుంది. అదే విధముగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖుల్ రబ్బి జిద్ని ఇల్మా (తాహా: 115) అనగా ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నీవు అల్లాహ్ తాలా తో ఓ అల్లాహ్ నా విజ్ఞానమును పెంచుము , నా విద్యను పెంచుము అని దుఆలు చేస్తు ఉండుము. అని దుఆను నేర్పించడం జరగింది. **(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 476, ప్రచురణ 2010, ఖాదియాన్).**

**128 వ జల్సా సాలాన ఖాదియాన్**

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 128వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 29, 30, 31 డిసెంబర్ 2023 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

## మురబ్బీలు, జీవిత సమర్పితులను ఉద్దేశించి హుజూర్ అన్వర్ గారి ప్రసంగం

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు కష్టించుట, వ్యాయామ అలవాట్లు, ఆరోగ్యమును కాపాడుకొనుటను, శరీరమును చురుకుగా యుంచుటకు ఏమి చేసేవారు అనే అంశములను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. వారు సోమరులు కానేకాదు. ఎంతగానో కష్టించే, శ్రమించే వారు. విడిగా యుండుటకు చాలా ఇష్టడే వారైనను కష్ట పడుటకు వెనకాడేవారు కాదు. వారు ప్రయాణము చేయదలచినప్పుడు అశ్వమును ఉద్యోగికిచ్చి ముందుకు పంపి అనేక సార్లు తాము నడిచే 20, 25 మైళ్ల ప్రయాణము చేసి గమ్యమునకు చేరేవారు. తరచుగా వారు నడిచే ప్రయాణము చేసేవారు. వాహనమును తక్కువే ఉపయోగించే వారు. నడిచే ఈ అలవాటు వారికి జీవితాంతం యుండెను. 70 సం॥ల వయసు దాటిన తరువాత వారికి జబ్బు చేసినను స్వచ్ఛమైన గాలి పీల్చుటకు రోజు వెళ్లేవారు. 4,5 మైళ్ల ప్రతి రోజు నడిచి వచ్చేవారు. కొన్ని సార్లు 7 మైళ్లు నడిచి వచ్చేవారు. వృద్ధాప్యము రాక ముందు ఫజర్ నమాజ్ కంటే ముందే నిద్ర లేచి విహారానికి వెళ్లేవారని వారు తెలిపేది. ఖాదియాన్ నుండి 5.5 మైళ్లు దూరాన యున్న వడాలా చేరుకున్న తరువాత ఫజర్ నమాజ్ సమయము అయ్యేది. ( సేకరణః రివ్యూ ఆఫ్ రిలీజియన్ ఉర్దు నవంబర్ 1916 సంపుటి 15, సంచిక 11, పుట 402)

ఇది మనకు ప్రత్యేకముగా జమాఅత్ పనులు అప్పగించబడిన జీవిత సమర్పితులకు ఆదర్శము. వీరిలో కూడ మురబ్బీలు మొదటి స్థానంలో యున్నారు. తమ ఆరోగ్యమును రక్షించుకొనుటకు, కష్టజీవి అగుటకు వ్యాయామం లేదా క్రమం తప్పకుండా వాయు విహారానికి వెళ్లవలెను. సమయభావము వలన లేదా మరో కారణముచే వాయు విహారానికి వెళ్లలేనిచో కొంత సమయము వ్యాయామానికి తప్పక కేటాయించవలెను. యువకులైన కొందరు ముబల్లిఘ్‌ల శరీరమును పరిశీలించినచో వారు వ్యాయామం చేయడం లేదని తెలుస్తుంది. వారిని ప్రశ్నించినప్పుడు మేము వ్యాయామం చేసేవారము, కాని కొద్ది రోజుల నుండి చేయడం లేదని సమాధానం ఇచ్చెదరు. మన ముబల్లిఘ్‌లు, మురబ్బీలకు గల భాధ్యతల దృష్ట్యా వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తు వారి ఆరోగ్యమును కాపాడుకొంటు చురుకుగా, ఉత్సాహంగా ఉండుటకు తగు జాగ్రతలు తీసుకోవాలి. ఇతర దేశాల జామియాలో విద్యాభ్యాసం ముగించుకొన్న ముబల్లిఘ్‌లను రబ్వా పంపించడం జరుగుతుంది. అచట వారికి ఆరోగ్యపరీక్షలు చేయడం జరుగుతుంది. అచటి కార్డియాలజిస్ట్‌గా భాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ నూరిగారు అల్లాహ్ తాలా అనుగ్రహంతో మన మురబ్బీలు చాలా మంచివారని, కాని బరువు దృష్ట్యా వారు అదిక బరువును కల్గియున్నారని, వారికి నేటి నుండే ఆరోగ్య పరిరక్షన గూర్చి శ్రద్ధ కల్పించాలి, లేనిచో మైదానంలోకి వెళ్ళిన పిదప వారు అతిగా నిర్లక్ష్యం వహించెదరని ఇది వారి ఆరోగ్యానికి హానికరమని నాకు ఉత్తరములు వ్రాస్తుంటారు.

కావున నేను తెల్పునది ఏమనగా మన మురబ్బీలు, జీవిత సమర్పితులు ఏదేని ఒక వ్యాయామం తప్పక అలవర్చు కోవలెను. మరో విషయమేమనగా ఈ పశ్చిమ దేశములలో ఆరోగ్యానికి హానికరమైన ఆహారము సర్వసాధారణము. దీని నుండి దూరముండవలెను. ఒకవేళ వంటరిగా ఉన్నచో, ఫ్యామిలి తోడు లేకున్నచో, మిషన్ హౌజ్‌లో ఉంటున్నచో మురబ్బీలకు తప్పకుండ కొంత సమయం లభిస్తుంది, ఆ సమయంలో ఒక మురబ్బీకి వంట చేయడం కూడ కొంతైనా రావలెను. నేనిలా మీకు ఉపదేశము మాత్రమే చేయడం లేదు. అల్లాహ్ తఆలా కృపానుసారము నేను క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తాను. ఏది ఏమైనప్పటికి మనకు ఆరోగ్యవంతులైన జీవిత సమర్పితులు, మురబ్బీలు అవసరం. కనుక ఈ కోణములో శ్రద్ధ చూపవలెను. తమ విధులను సక్రమంగా నిర్వర్తించుటకు తమ ఆరోగ్యము పట్ల నిర్లక్ష్యము వహించరాదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను ఆధారం చేసుకొని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరో సంఘటనను ఈ విధముగా తెల్పిరిః నేడు మనము స్పీకర్‌లలో మాట్లాడుతు మన మాటలను నలుగురి చేరవేస్తుంటాము, అందువలన మనలో అనేకులకు పెద్దగా మాట్లాడ వలసిన అవసరం ఏమియు ఉండదు. లేదా కొద్దిగా గట్టిగా మాట్లాడగలము. ప్రత్యేకించి వక్తలు, మురబ్బీలు ప్రచార కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు గట్టిగా మాట్లాడవలసి ఉంటుందని గుర్తుంచుకోవాలి. బీద దేశాలలో స్పీకర్‌లను ఏర్పాటు చేయలేని పరిస్థితులు కూడ అప్పుడప్పుడు ఎదురవుతుంటాయి. ప్రాచీన కాలంలో స్పీకర్‌లు ఉండేవి కావు. సమావేశాలలో మాటలను చేరవేయుటకు చాలా కష్టపడేవారు. అందుకోసం వారు ప్రజల వరకు మాటలను చేరవేయుటకు ప్రాక్టిస్ కూడ చేసేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారు సాధారణ రోజులలో నెమ్మదిగా మాట్లాడేవారు. కాని అవసరమును బట్టి ఇస్లాం బోధనలను వ్యాపింప జేయుటకు వారు ఏవిధముగా ప్రయత్నించేవారో ఆ చిత్రమును హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ఇలా వివరించిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) లాహోరులో ఉపన్యసించుటకు సిద్ధమవుతున్నప్పుడు లాహోర్‌లో ఉపన్యసించే ప్రాంగణం జనులతో నిండిపోయినది. సమూహం ఎంతగా ఉండేనగా ప్రాంగణపు ద్వారములు తెరవబడినవి, పైగా వరండాలో కూడ సామియానాలు వేసిరి. అయినను జనులు ఆ ప్రాంగణమంతయు నిండిపోయిరి. ఉపన్యాసం ప్రారంభించినప్పుడు వారి గొంతు నెమ్మదిగా నుండెను. కొందరు వినబడడం లేదని అల్లరి కూడ చేయసాగిరి. కాని కొద్ది సేపటికే వారు ఎంత గట్టిగా ఉపన్యసించ సాగిరనగా వారి ఉపన్యాసమును వినువారికి ఆకాశం నుండి ఎవరో శంఖం పూరించిన శబ్దం వలె వినిపించ సాగెను. ప్రజలు నిశబ్దమును వహించిరి. మరల వారు ఇట్లనిరి, గొంతెత్తి ప్రసంగించడం కూడ ధార్మిక సేవలోని ఒక భాగమే.

( అల్ ఫజల్ 2 మార్చి 1960, సంపుటి 14/46 సంచిక 49 పుట2)

కొన్ని సార్లు ధార్మిక సేవ కొరకు గొంతెత్తి మాట్లాడవలసి ఉంటుంది. అందువలనే ఎవరిపై ఈ భాధ్యత గలదో వారు దీని అభ్యాసంనకు ప్రయత్నించవలెను.

కొన్ని సార్లు ఎంతో వ్యాకులతతో కొందరిట్లందురు. మా సత్కార్య స్థితి ఒకే విధముగా యుండదు. ఎంతో కలత చెందుచున్నాము. మానవుడు ఈ విధముగా ఆత్మ పరిశీలన చేసుకొంటూ నాలో సత్కార్య తగ్గుదల ఎందుకు కలిగినదని వ్యాకులత చెందు విషయము మంచిదే. ఈ వ్యాకులత ఎక్కువ సమయము యుండక చికిత్సకు ఉపకరించవలెను. మొత్తమునకు ఇది చాలా మంచి లక్షణం. కాని కొన్ని సందర్భాలలో చేదు దరి చేరకున్నను, సత్కార్య స్థితిలో ఎచ్చు తగ్గులు వస్తుంటాయి. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వారి ఒక అనుచరుడు వచ్చి ఇట్లనెను. నేను దాంబికుడను. నేను మీ సమావేశములో కూర్చొనియుండగా నా స్థితొక విధముగా యుండును. మీ సమావేశము నుండి బయటికి వెళ్ళిన తరువాత నా స్థితి మరొక విధముగా యుండును. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇదే ఒక విశ్వాసి లక్షణము. నీవు దాంబికుడవు కాదు.

( సేకరణః సునన్ తిర్మిజి, అబ్‌వాబుల్ ఖయామతి, వ రకాయిక్, బాబ్ మన హదీస్ సంఖ్య 2514)

ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సన్నిదిలో హృదయ శుద్ధితో కూర్చునేవారు, ఏదైన నేర్చుకొనుటకు ఆసక్తి కల్గిన వారు అల్లాహ్ తాలా అనుగ్రహంను పొందుటకు ఉపస్థితులయ్యే వారు. వారిపై ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పరిశుద్ధ ఆత్మ, వారి సామీప్యం తప్పక ప్రభావం చూపేవి. వారిపై చూపినవి కూడ. కాని వారు వారి సన్నిది నుండి దూరం అయినచో వారి సత్కార్య స్థితిలో ఎచ్చు తగ్గులు ఉండేవి. కాని మొత్తానికి వారి హృదయంలో దైవభీతి యుండేది. స్వచ్ఛత యుండేది. అందు కొరకే వారి హృదయంలో సత్కార్యపు ఎచ్చు తగ్గుల పరంపర అధికమయి ధార్మికం నుండి ఎక్కడ దూరం అవుతామోనని, ఎక్కడ దాంభికత్వం చేరుతుందో అనే ఆందోళన వారికి కల్గేది, ఇది అనుచరుల లక్షణం. ఈ స్వభావం ఏర్పడినప్పుడే మానవుడు దు:ఆల వైపు, ప్రాయశ్చిత్తం వైపు మరలి తన లోపాలను చక్కదిద్దు కోగలడు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఈ అంశంను మరొక చోట ప్రస్తావిస్తు ఇట్లనిరి: " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా

తెల్పేవారు, కొందరి పిల్లల ఆరోగ్యం తల్లి దండ్రుల దృష్ట్య మంచిగానే ఉంటుంది. ఏదైన జరిగినప్పుడు అది కొద్ది మోతాదులో ఉన్నను ఎంతో జరిగినదనే ఆవేదన తల్లికి కల్గుతుంది. అందువలన ఆ తల్లి తన బాలుడికి సరైన చికత్స చేయిస్తుంది. ఆ విధముగా బాలుడు అనారోగ్యము నుండి కాపాడబడును. కాని కొందరు తల్లులకు వారి పిల్లలు అనారోగ్యము చెందిన విషయం చాలా ఆలస్యంగా జబ్బు అధికమై స్థాయి, వైద్యం నుండి చేయి దాటిన తరువాత తెలుస్తుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెల్పిరి, మొత్తానికి తల్లి భయం కూడ బాలుని ఆరోగ్యమునకు లాభము చేకూర్చుతుంది. అదే విధముగా తమ స్వభావంలో ఏమైన అనారోగ్యం ఉండకూడదనే భయం కూడ మానవునికి లాభము చేకూర్చుతుంది. ఈ విధముగా మానవుడు కష్టాలను ఎదుర్కొనుటకు సిద్ధమవును. తనను తాను ఇతరుల దాడుల నుండి రక్షించుకొనును. (సేకరణః అల్ ఫజల్ 7 ఆగష్టు 1949, సంపుటి 3, సంచిక 180, పుట 4)

కావున సత్కార్యములలో వృద్ధి చెందుతు తమ స్థితి గతులను అల్లాహ్ తాలా ఆదేశాను సారంగా స్థిరపర్చుకొను ప్రజలే తల్లుల వలే తమ ప్రార్ధనలలో, దు:ఆలలో తగ్గుదల ఏర్పడినచో దానిని పాపముగా భావించెదరు. అంతేగాకుండా చికత్స చేయలేని జబ్బుగా ఎక్కడ మారుతుందోనని ఆవేదన చెందుతుంటారు. ఆం హజ్రత్ సల్లలల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఎంతో అదృష్టవంతులు. వారు తమ స్థితిని గ్రహించి కలత చెంది వారి (స) సేవలో హజరయ్యేవారు. ఆం హజ్రత్ సల్లలల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి వలన తమ చికిత్స చేసుకునేవారు. కాని మనము ఈ కలత చెందుచూ తమ ప్రార్ధనలు, దుఆలు, క్షమాపణ పద్ధతిని సదా అవలంభించవలెను. ఈ విధముగా తమ చికిత్స చేసుకొంటుండవలెను. మనకు అపోహ యున్నను ఈ అపోహ నిర్లక్ష్యము కంటే మంచిదే. ఎందుకనగా కొన్ని సార్లు నిర్లక్ష్యము అల్లాహ్ తఆలా నుండి దూరము తీసుకెళ్లును. అనంతరం క్రమేణ మనము ధర్మము నుండి కూడ దూరమగుదుము. ఇలా చికిత్స చేయలేని ఆధ్యాత్మిక రోగమునకు గురి అగుదుము. ఈ విధముగా తమ సత్కార్యముల వైపు చాలా దృష్టి సారించవలసిన అవసరమున్నది.

ఆనందము, దుఃఖము భావముతో ముడిపడియున్నదని తెలుపు అంశమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. ఉదా॥ ఒకరి గృహములో వివాహమున్నచో ఆ వివాహ ఆనందము కొరకు ఋణము తీసుకోవలసి వచ్చినను అతడు ఋణము తీసుకొని ఆనందము జరుపుకొనుటకు ప్రయత్నించును. అతని సమీపులు కూడ అతని ఆనందములో భాగస్వాములవుతారు. కాని దీనితో సంబంధము లేని మరో వ్యక్తికి ఆ వ్యక్తి ఆనందపడుట లేదా అతని వంశీకులు ఆనందపడుట లేదా అతని సమీపులు ఆనందపడుట, అందుకు వారు తమను తాము కష్టములో పడేసుకొనుట లేదా ఋణము తీసుకొనుట ఎలాంటి ప్రాధాన్యతను కలిగించదు. ఇదే విధముగా ఒక వ్యక్తి తన కుటుంబ పోషకునిగా యుండి మరణించినచో అతని కుటుంబమునకు తీవ్ర శోకము మిగులును. కాని ఇతనితో సబంధము లేని ఇతరులకు అతని మరణము ఎలాంటి ప్రాధాన్యత సంతరించదు. వేలాది జనులు రోజు మరణింతురు. కాని మనకు పరిచయం లేని వారి గురించి తెలిసినను ఎలాంటి భావములు కలుగవు. కాని మన సమీపులు ఎవరైనా మృతి చెందినచో చాలా బాధ కలుగును. మరి కొందరు ప్రజలను బాధలకు గురి చేసిన వారు కూడ ఉందురు. ఉదా॥ దోపిడి దారులు, ఉగ్రవాదులు. వీరు మరణించినచో ఒక వర్గము వారికి బాధ కన్న సంతోషమే ఎక్కువ కల్గును. కాని వారి బందువులకు మాత్రం వారి మరణం కూడ బాధనే కల్గించును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఈ భావముల పరంపర విచిత్రముగా నుండును. దీనిని గమనించినచో ఆసక్తికర ప్రభావము కలుగును. ఒక విషయము ఒకరి కొరకు ఆనంద ఘడియ కాగా మరో వ్యక్తికి తీరని దుఃఖమునకు కారణమగును. మరి కొందరికి ఏ ఒక్కరి విషయములో బాధ కలుగదు, సంతోషం కలుగదు. వారిట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశమును నాకు ఒక్క వాక్యముతో అవగాహన కల్పించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రమం తప్పకుండా దినపత్రికలు పఠించేవారు. ధర్మ కార్యములు అప్పగించబడిన మన లాంటి వ్యక్తులకు ఇందులో గుణపాఠం గలదు. వారు క్రమం తప్పకుండా దినపత్రికలు పఠించవలెను. చిన్న చిన్న వార్తలు కూడ చదవవలెను. ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వారు క్రమం తప్పకుండా దినపత్రికలు పఠించేవారు. ఇది 1907 సం॥ నాటి విషయము. దినపత్రిక పఠించుచు మహ్మూద్ అని నన్ను పిలిచిరి. నేను చేరుకోగానే ఒక వ్యక్తి చనిపోయినాడని నాకు వార్త వినిపించిరి. నాకతని పేరు గుర్తు లేదు. ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. విని నాకు నవ్వు ఆగలేదు. నాకేమితని నేనంటిని. హజ్రత్ గారిట్లనిరి. ఇతని గృహము శోకసముద్రమై ఉండవచ్చును. నాకేమిటని నీవంటావా? ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. దీనికి కారణమేమిటి ? దీనికి కారణమేమిటనగా సంబంధము లేనందున అతనికి బాధ కలుగలేదు. ఇదే విధముగా ఏదైనా సంతోషకర విషయమున్నను సంతోషము కలుగదు. హజ్రత్ హకీం నూరొద్దీన్ (ర) గారి కుమారుడైన మియాం అబ్దుస్సలాం గారి ని:ఖా సమయంలో ఈ విషయమును హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) వివరించిరి. అంతేగాకుండా మరల వారు ఇట్లనిరి, ఒకవేళ హజ్రత్ హకీం నూరొద్దీన్ ఖలీఫా గారు జీవించి ఉన్నచో ఈ సంతోష సమయంలో ఎంతో ఆనంధించేవారు. ఏన్నో దు:ఆలు చేసేవారు. ఆ విధముగా ఇతరులకు కూడ దు:ఆలు చేయవలెననే ఎంతో ప్రోత్సాహం కల్గెది. ఈ ఘడియా, ఈ వేడుక మన హృదయంలో ఎంతో ప్రభావాన్ని చూపించేవి. మనపై ప్రేమ గలవారు, మన కోసం ఎంతగా దు:ఆలు చేస్తారో మనకు తెలిసి వచ్చెది. ఈ విషయం మన శరీరంలోని అనువణుపు పులకరింపజేస్తుంది. (అల్ ఫజల్ 2 నవంబర్ 1922, సంపుటి 10, సంచిక 35, పుట 5)

కనుక ఈ విషయమును గుర్తుంచుకొని తమ ఉపకారులు, వారి సంతానము కొరకు ప్రత్యేకంగా దుఆ చేయవలెను. ఆనందము, దుఃఖ సమయమున వారిని స్మరించుకోవలెను. జమాఅత్ సభ్యుల పట్ల సాధారణంగా మనము ఆనందము, దుఃఖమును వ్యక్తపరచవలెను. ఎందుకనగా జమాఅత్ కూడ ఒక ప్రాణి వంటిది. జమాఅత్ ప్రతి సభ్యుని బాధను, ఆనందమును గుర్తించినప్పుడే మనకు కూడ ఆనందము, బాధ కల్గుతుంది. ఏర్పడును. అప్పుడే జమాఅత్‌లో ఐక్యతమత్యం ఏర్పడుతుంది.

హజ్రత్ హకీం నూరొద్దీన్ (ర) ప్రధమ ఖలీఫా గారి వినయంను గూర్చిన ఒక సంఘటనను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఈ విధముగా తెల్పిరి: "ప్రథమ ఖలీఫా గారి గూర్చి నాకు గుర్తున్న విషయం ఏమనగా అబ్దుల్ హకీం పట్యాల్వి మార్గ భ్రష్టత్వంను స్వీకరించక ముందు అహ్మదియునిగా ఉన్న రోజులలో మొదటి ఖలీఫా గారు వారిని చాలా ఇష్టపడేవారు, అబ్దుల్ హకీం కూడ మౌల్వి గారితో చాలా సన్నిహిత సంబంధాలను కొనసాగించే వారు. వారి మధ్య సన్నిహిత సంబంధాలు ఎంతగా ఉండేవనగా అతడు తరువాత కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తిరస్కరించిన కూడ "మీ జమాఅత్‌లో కేవలం మౌల్వి నూరొద్దీన్ గారు కాకుండా మరెవ్వరు కూడ అనుచర వర్గంతో పోలికలు కల్గినవారు లేరని" వ్రాసినాడు. ఈ వ్యక్తి జమాఅత్ కొరకు చాలా గర్వించ దగినవారు. ( హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి) అబ్దుల్ హకీం పట్యాల్వి ఒక వివరణ(తఫ్సీర్)ను కూడ వ్రాసెను. అందులో వారు చాలా వరకు హజ్రత్ హకీం నూరొద్దిన్ (ర) గారిని అడిగి తెలుసుకొని వ్రాసినను అబ్దుల్ హకీం మత భ్రష్టత్వంను స్వీకరించిన పిదప మౌల్వి గారు కంగారుపడచు తన శిష్యులను పిలిచి మీరు త్వరగా వెళ్లి నా గ్రంధాలయము నుండి అబ్దుల్ హకీం తఫ్సీర్‌ను వెంటనే తొలగించండని ఆదేశించిరి. ఆ తఫ్సిర్ వలన అల్లాహ్ తాలా నాపై ఆగ్రహం చూపించవచ్చునని భయంనొందేవారు. ( హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి) వాస్తవానికి అది పవిత్ర ఖుర్ఆన్ యొక్క తఫ్సీర్ మాత్రమే, అందులో గల అనేక సూక్తులకు వివరణ హజ్రత్ మౌల్వి గారినే అడిగి తెలుసుకొనిరి. అయినను ఆ తఫ్సిర్ ఉండడం వలన అల్లాహ్ తాలా వారి(ర) పై ఎక్కడ ఆగ్రహించునో అనే భయంతో వారు తమ గ్రంధాలయము నుండి ఆ తఫ్సిర్‌ను తొలగించిరి. అంతేగాకా ఆ పుస్తకం గ్రంధాలయంలో ఉన్నచో ఇతర పుస్తకాలను కూడ ఎక్కడ మలినం చేయునో అని భయం నొందిరి".

(అల్ ఫజల్ 21 జూన్ 1944. సంపుటి 22, సంచిక 143, పుట 1)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 23 NOV - 2023 Issue No. 47

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఇది ధార్మిక పౌరుషం, దైవ భీతి. మనందరికి ఇది ఒక ఉదాహరణ.

జమాఅత్ పరంగా ఒకరిని శిక్షించినప్పుడు లేదా ఒకరిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకున్నప్పుడు  వ్యతిరేకంగా చర్యలు చేపట్టినప్పుడు నాకు వ్యతిరేకంగా చేపట్టిన ఫలానా చర్య పొరపాటు, ఫలానా వ్యక్తికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోక పక్షపాతం వహించిరని కొందరు విమర్శిస్తుంటారు. ఇటువంటి విమర్శలు కొత్తేమి కాదు. ప్రతి కాలములో ఇలా విమర్శించేవారు ఉండేవారు. నేడు కూడ ఇలా విమర్శిస్తున్నారు. గతములో కూడ ఇలా విమర్శించేవారు. ఇటువంటి వ్యక్తుల గురించి తెలుపుచు హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి.

వాస్తవమేమనగా వ్యవస్థ మనుగడకు ఏకాభిప్రాయాల ఒక పరిధి యుండును. ఒక భేదాభిప్రాయము పెద్దగా కనిపించవచ్చును. కాని ఆ భేదాభిప్రాయము పీడనముకు కారణము కానిచో ఆ విభేదము గల వ్యక్తిని జమాఅత్‌లో యుండుటకు అనుమతించవచ్చును. కాని మరో వ్యక్తి చిన్న విభేదము కలిగియున్నను అతని విభేదము పీడనమునకు కారణమైనచో అతన్ని జమాఅత్ నుండి బహిష్కరించ వలసివచ్చును. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఒక స్నేహితుడు ఒకసారి ఇట్లడిగెను. నేనిప్పుడే షీయ వర్గమును వీడి వచ్చినాను. హ్రజత్ అలీ (రజి)ను హ్రజత్ అబూబకర్ (రజి), హ్రజత్ ఉమర్ (రజి) కంటే గొప్పగా భావింతును. ఎందుకనగా నాపై షీయ వర్గ ప్రభావము అధికముగా యున్నది. ఈ విశ్వాసము కలిగి యుండి నేను మీ బైఅత్ చేయగలనా? మీరు బైఅత్ చేయవచ్చునని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారికి సమాధానమిచ్చిరి. కాని దీనికి విరుద్ధముగా ఒక సారి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొందరు వ్యక్తులను  శిక్షలో భాగంగా ఖాదియాన్ విడిచి వెళ్లాలని ఆదేశించిరి లేదా వారి గురించి ఒక కరపత్రము ముద్రించిరి. కారణమేమిటనగా వారు ఐదు పర్యాములు నమాజులలో పాల్గొనేవారు కాదు. వారి సమావేశములలో గుడ్గుడి, అనవసర మాటలు కొనసాగేవి. హ్రజత్ అలి (ర) ను హ్రజత్ అబూబకర్ (ర) కన్న గొప్పవారిగా భావించుటలో మరియు గుడ్గుడి సేవించుటలో ఏది సమస్యాత్మక విషయమో మీరే చెప్పండి. అందరు ముక్త కంఠంతో హ్రజత్ అలి(ర) ను హ్రజత్ అబూబకర్ (ర) కన్న గొప్పగా భావించుటయే పెద్ద విషయమందురు. గుడ్గుడిని సేవించుటను చిన్న విషయం అందురు. కాని హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక పెద్ద విభేదము కల్గిన వ్యక్తిని తన బైఅత్ చేయుటకు అనుమతి నిచ్చిరి. నమాజ్‌లు సల్పని వారిని, గుడ్గుడి సేవించు వారిని, అనవసరపు విషయాలలో తల దూర్చుతు సమయంను వృదా చేయువారిని ఖాదియాన్ నుండి బహిష్కరించిరి. వాప్తవానికి హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) స్వయంగా ఒక విందులో ఇలాంటి ఒక వస్తువును ఏర్పాటు చేయించిరి. తుర్కుల రాయభారి హుస్సేన్ కామి ఖాదియాన్‌కు వచ్చిప్పుడు అతని కొరకు ఈ ఏర్పాటు చేసిరి. (హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (ర) మరల ఇట్లు తెల్పిరి:) నేను ఆ సమయంలో బాలుడిని. అయినను నాకు గుర్తున్న విషయం ఏమిటనగా ఒక విందులో హ్రజత్  మౌల్వి అబ్దుల్ కరీం గారు వీరికి దూమపానపు అలవాటు ఉన్నది, ఒకవేళ వీరికి మనం దూమపానం ఏర్పాటు చేయనిచో వారికి బాధ కల్గుతుందని తెలుపగా, హ్రజత్ మసీహ్ మౌవూద్ అది మద్యము వలే నిషేదితమైన వస్తువు కానందున దానిని ఏర్పాటు చేయుటలో ఎలాంటి అభ్యంతరం లేదని  తెలిపిరి. మద్యము వలె నిషేధించబడని వస్తువును వినియోగించి నందుకు ఒక వ్యక్తిని వారు జమాఅత్ నుండి బహిష్కరించిరి. హ్రజత్ అలీ (రజి) కంటే హ్రజత్ అబూబకర్ (రజి)ను గొప్పగా భావించు విశ్వాసము తాము కలిగియుండి, హ్రజత్ అబూబకర్ (రజి) కంటే హ్రజత్ అలీ (రజి) ను గొప్పగా భావించే వ్యక్తికి బైఅత్ చేసే అనుమతినిచ్చిరి. వాస్తవమేమనగా కొన్ని విషయములు సందర్భానుసారము పెద్దగా యుండును, వాస్తవానికి అవి చిన్నవిగా యుండును. కాని కొన్ని విషయములు సందర్భమును బట్టి చిన్నవిగా యుండును కాని అవి వాస్తవానికి పెద్ద ప్రభావము చూపును.

కనుక సందర్భమును బట్టి ఒక్కోసారి పెద్ద విషయమును విస్మరించబడును, చిన్న విషయముపై చర్యలు చేపట్టుదురు. కాని విమర్శలు చేసేవారు ఎన్నడు తెలివిని ఉపయోగించలేదు. కేవలం వారు విమర్శలు చేయుదురు. ( అల్ ఫజల్ 13 సెప్టెంబర్ 1961, సంపుటి 15/50, సంచిక 211, పుట4)

శిక్ష విధించబడిన వారికి కొందరు సహాయకులు లభింతురు. ఏ విషయము వలన వారికి శిక్ష లభించినదో వారికి తెలియనే తెలియదు. కనుక అనవసరముగా జోక్యము చేసుకోకూడదు లేదా సిఫారసులు చేయకూడదు. జమాఅత్ వ్యవస్థ భావించినచో సమీక్ష జరిపి క్షమించును కూడ. నేను చెప్పినట్లు ఇటువంటి విమర్శకులు నేడు కూడ యున్నారు. తప్పుడు పనులు చేస్తారు శిక్ష విధించినప్పుడు సంస్కరించుకొనే బదులు మరింత వ్యతిరేకంగా మాట్లాడుతారు. మేము ఇప్పుడెలా ఉన్నామో అలాగే ఉంటాము, కాని మమ్ములను జమాఅత్ వ్యవస్థలో భాగస్వాములు చేయాలని కూడ మొండిగా వాదిస్తుంటారు.

ఇచట మరల తెల్పునది ఏమనగా, తుర్కుల రాయభారి కొరకు అతని అవసరపు వస్తువును హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) ఏర్పాటు చేసినను హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ)నకు గుడ్గుడి, దూమపానం వంటివి ఇష్టము లేకుండేవి. కొన్ని సంధర్బాలలో వాటిని తమరు ద్వేషించేవారు.

ఏవిధముగా ప్రచారం చేయాలి, ప్రచారం కొరకు ఏయే మార్గాలను ఎంచుకోవాలి అనే విషయాలను గూర్చి హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఒక సందర్భములో ఇట్లు తెల్పిరి: “ప్రచార నిర్వాహక వ్యవస్థ వారు కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాని కర పత్రాలు ఎక్కువ కాలం నిల్వ ఉండవు. హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రకటణల ద్వారా ప్రచారం చేసేవారు. ఆ ప్రకటణలు ఒకటి రెండు పేజిలుగా ఉండేవి. వాటి ద్వారా దేశంలోనే ఒక విప్లవం సృష్ఠించేవారు. వాటిని అదిక సంఖ్యలో ప్రచురించేవారు. ఆ కాలంలో అదిక సంఖ్యలో అనగా వెయ్యి, రెండు వేలుగా ప్రచురించేవారు. కొన్ని సంధర్భాలలో పది పది వేలలో ప్రచురించేవారు. నేడు మన జమాఅత్ ఇరవై రేట్లు అదికంగా గలదు. కావున నేడు ఈ ప్రకటణ ప్రతాలు 50 వేల నుండి  లక్ష వరకు ప్రచురించినచో ప్రజల దృష్ఠిని ఏవిధముగా  ఆకర్శించునో మనకు తెలుస్తుంది”.

అల్లాహ్ తాలా దయ వలన నేడు కొన్ని ప్రాంతాలలో కొన్ని వార్తలు లక్ష్యల సంఖ్యలో, పదిలక్షల సంఖ్యలో ప్రచురించ బడుతున్నాయి. వాటి ప్రభావం ఇతర దేశాలపై కూడ చూపుతుంది. ప్రస్తుతం అమెరికా నుండి వచ్చిన నివేదిక ప్రకారం స్వీడన్ యొక్క వార్త ఏజెన్సి వారు తమ ప్రతినిధుల ద్వార అమేరిక జమాఅత్ సభ్యులతో సంప్రదించి స్వీడన్‌లో ఇస్లాం యొక్క ప్రచారం మీ జమాఅత్ ద్వారా పెద్ద ఎత్తున జరుగుచున్నది.ఇది ఎందుకు జరుగుచున్నది? ఎలా చేయుచున్నరో? తెలుసుకోవాలని ఉన్నది. కావున మేము మీ ఇంటర్వ్యు తీసుకోనుటకు సిద్దముగా ఉన్నామని తెల్పిరి. ఈ విధముగా కూడ ఇతర దేశాలలో ఆసక్తి పెరుగుతున్నది. నా పర్యటణల సమయంలో కూడ అచటి లక్షల జనులకు అహ్మదియ్యత్ ఇస్లాం సందేశం చేరుకున్నది. మొత్తమునకు ప్రకటణల ద్వారా, వార్తల ద్వారా, మీడియా ద్వారా చాలా విపృత స్థాయిలో  సందేశము వ్యాపిస్తున్నది. సాధారణ కర పత్రముల ద్వార ఇంత పెద్ద మొత్తములో  వ్యాపింప జేయలేము.

(8వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of  Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz